ముస్లింలకు మౌలానా ఆజాద్ సలహా —1-వ పేజీ

మదరాసు-ఒరిస్సా సరిహద్దు విచారణ —3-వ పేజీ

ఆంధ్రపత్రిక.

రాష్ట్రంలో గాంధి జయంతి ఉత్సవాలు —4-వ పేజీ

ఏనిమిదికోట్లు ఖర్చుపడిన ఆవడి సైనికకేంద్రం —3-వ పేజీ

The Andhra Patrika, Madras. } Regd. No. 1118 Vol 32. TUESDAY. 9th October, 1945. No. 158. వెల ఒకఅణా. {Founder : K. Nageswara Rao.

పండిట్ నెహ్రూ ప్రభృతులకు జావా జాతీయనాయకుని ఆహ్వానం

ఆగస్టుసంఘటనల్లోప్రాణాలర్పించిన వీరులకుటుంబాలకు ధనసహాయం

యు. పి. రాష్ట్ర కాంగ్రెస్‌కమిటీ తీర్మానం

లక్నో, అక్టోబరు 6: సంయుక్తరాష్ట్ర కాంగ్రెసు కమిటీ సమావేశం ఈరోజు జరిగింది. ఈ కమిటీ గత సమావేశం మూడేళ్ల క్రితం జరిగింది. దీర్ఘ కారాగార వాసానంతరం అనేకమంది మిత్రులు నేటి సభలో కలుసుకోడానికి వీలైంది. సమావేశం జరిగిన గంగా ప్రసాద్ స్మారక భవనాన్ని వందలాది త్రివర్ణపతాకాలతో అలంకరించారు. "క్విట్ ఇండియా", "ఢిల్లీ చలో", "డై హార్డ్" అనే మూడు నినాదాలు అట్టలపై వ్రాసి సభావేదికపై కట్టారు. శ్రీ కృష్ణదాపాలీవాల్ సభకు అధ్యక్షత వహించాడు. పండిట్ నెహ్రూ, గోవిందవల్లభపంత్, మౌలానా హుస్సేన్, అహమ్మద్ మద్నీ, హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం, శ్రీ ప్రకాశ్, పురుషోత్తమదాస్ టాండన్, బాబూసంపూర్ణానంద్, ముజఫర్ హుస్సేన్ మొదలైన వారందరూ హాజరైనారు.

పండిట్ నెహ్రూ ఈ కింది తీర్మానాన్ని ప్రతిపాదించాడు:

"మూడేళ్ల తుపాను అనంతరం ఈ సమావేశం జరుగుతున్నది. ఈ మూడేళ్లలో యుద్ధతాకిడికి తట్టుకున్నాం. విదేశీయ, సామ్రాజ్య ప్రభుత్వంపై ప్రజాబాహుళ్యం తిరుగుబాటు సాగించింది. ప్రభుత్వం సాగించిన దాక్షిణ్యరహిత దౌర్జన్య కాండను ఎదుర్కొన్నాము. ఈ పరిస్థితులన్నిటినీ అధిగమించిన రాష్ట్ర ప్రజలను ఈ సమావేశం అభినందిస్తున్నది. భారతదేశ స్వేచ్ఛా స్వాతంత్ర్య సాధనోద్యమంలో బాధలు పడినవారందరికీ రాష్ట్ర కాంగ్రెస్ తన జోహార్లు అర్పిస్తున్నది.

2వ పేజీ చూడుడు

ప్రాచ్యదేశాలలో బ్రిటిష్ వాణిజ్యం

మంచి అవకాశాలు కలవని పత్రికా విలేఖరి అభిప్రాయం

లండన్, అక్టోబర్, 7: వస్తుసామగ్రుల కొరకు కావలసిన స్టీమర్లు యథాప్రకారం మార్కెట్టుకు బ్రిటను దేశం దూరప్రాచ్యదేశాలలో బ్రహ్మాండముగా వ్యాపారం సాగించేందుకు చాలా అవకాశాలు ఉన్నాయని లండనులో గల న్యూస్ ఆఫ్ దివరల్డు అనే పత్రికయొక్క విలేఖరి రంగూనునుండి తెలుపుచున్నాడు. ఇరాక్, ఇరాన్, ఇండియా, సింహళం, మలయా, సయాము, బర్మా, ఫ్రెంచి, ఇండోచైనా, చైనా మున్నగు దేశాలలో సుమారు 10 వేల మైళ్లమేరకు ప్రయాణం చేసిన యీ విలేఖరిపై అభిప్రాయానికి వచ్చినట్లు అంటున్నాడు. తమకు కావాలసిన వస్తువులను కొనుక్కొనికిగాని తుదకు వినిమయ పద్ధతినైనా బదయటానికి యీ దేశాలు సంసిద్ధంగా నున్నాయనియు, యితర విదేశాల పోటీరాకముందే బ్రిటను యీ దేశాల మార్కెటును పట్టుకోడం మంచిదని విలేఖరి వ్రాశాడు.

దూరప్రాచ్య దేశాల మార్కెట్లను వశపరుచుకోటానికి అమెరికా తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఆరు నెలలు ఆలస్యం చేస్తే బ్రిటనుకు యీ మార్కెట్లు జారిపోగలవని విలేఖరి తెలుపుచున్నాడు. ఈ దేశాలలో రబ్బరు, సత్తు, తుత్తునాగం, ఉల్ఫ్రాం టిన్, చక్కెర విశేషంగా ఉంది. బ్రిటను ఆలస్యం చేయకపోతే యీ పదార్థములు బడయవచ్చును.

(రాయిటరు)

కాంగ్రెసు వాండ్లను కొట్టినందుకు

పోలీసుఉద్యోగులకు శిక్షలు

గోరఖపూర్ (అసామ్) అక్టోబరు 6: పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరుకు 200 రూపాయలున్నూ హెడ్ కానిస్టేబుల్‌కు 50 రూపాయలున్నూ జిల్లామేజస్ట్రేటు శిక్ష వేసినాడు. 1943-వ సంవత్సరము జనవరి మాసములో అరెస్టు అయిఉన్న అయిదుగురు కాంగ్రెసువారిని కొట్టినారనే నేరానికి ఇండియన్ పినల్‌కోడ్డు 323-వ సెక్షన్ ప్రకారము శిక్ష విధించడము అయింది. ఈ పోలీసువారి దెబ్బలనుంచి ఆ కాంగ్రెసువారి అయిదుగురికిన్నీ తీవ్రమయిన గాయాలుతగిలినవి. ఈనేరములో మరిముగ్గురు కానిస్టేబుళ్లు పదలివేసినారు.

ఇండోనీసియా వచ్చిని జస్థితిని పరిశీలింపమని సాకర్నో విన్నపం

రాజకీయ ఖైదీల విడుదల

కాంగ్రెసు ముఖ్యోద్దేశము

మౌలానా ఆజాద్ అభిప్రాయము

లాహోరు, అక్టోబరు 7: "ప్రతిఒక్కరునూ జయిలునుంచి విడుదలయ్యే పర్యంతమున్నూ నాకు మనశ్శాంతి ఉండదు," అనిమౌలానాఅబుల్‌కలాం ఆజాద్ యనబడు ఇండియాయూనిసు అధ్యక్షుడు ప్రబోధచంద్ర అనే అతనితో చెప్పినాడు.

ఈ ప్రబోధచంద్ర రాజకీయఖైదీలు (విద్యార్థి ప్రచారకులతోసహా) జయిలునుంచి విడుదలచేయించే విషయము చర్చించడానికి ఈరోజున మౌలానాఆజాద్ దగ్గిరకు వచ్చినాడు.

ఈవిషయములో మౌలానా ఆజాద్ ఇండియాలో ఉన్న అత్యంత ఉన్నతాధికారులతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లున్నూ వీరిని జయిల్లనుంచి విడుదల చేయించడానికి తన యావచ్ఛక్తి యుక్తులూ వినియోగిస్తున్నట్లున్నూ చెప్పినాడు. యావద్భారతదేశములోనున్నూ జయిల్లలో కుళ్లుతున్న రాజకీయ ఖయిదీలను విడుదల చేయించడమే కాంగ్రెసువారి ముఖ్యోద్దేశము అనిన్నీ మౌలానా ఆజాద్ ప్రబోధచంద్రతో చెప్పినాడు.

'ప్రాచ్యప్రజల స్వాతంత్ర్యహక్కును గుర్తిస్తూ అసందిగ్ధప్రకటన చేయాలి'

బ్రిటిష్‌ప్రధాని అట్లీకి పెన్నర్ బ్రాక్వేలేఖ

లండన్, అక్టోబర్ 7: 'జావావచ్చి, ఇక్కడి పరిస్థితులను స్వయంగా పరికించి తెలుసుకోండి' అని చైనానుంచి చాంకైషేక్ సతీసీ, భారతదేశంనుంచి పండిత జవాహర్లాల్ నెహ్రూనూ, ఆస్ట్రేలియానుంచి డాక్టర్ హెర్బర్ట్ ఎవాట్‌సీ, ఫిలిప్పీన్స్‌నుంచి జనరల్ కార్లోస్ రోములోసీ ఇండోనీసియా జాతీయ ప్రభుత్వనాయకుడు డాక్టర్ సోకార్నో రేడియోద్వారా ఆహ్వానించాడు.

వీరు నలుగురూ 'స్వాతంత్ర్యోద్యమనాయకులు'అని ఆయన పేర్కొన్నాడు.

ఆసియా, ఆఫ్రికాదేశాల ప్రజల స్వాతంత్ర్యోద్యమాలను అణిచివేయడంలో భారతీయ సేనలు పాల్గొనరాదని సెప్టెంబర్ 30-వ తేదీన పండిత జవాహర్లాల్‌నెహ్రూచేసిన ఉపన్యాసభాగాన్ని ఇండోనీషియన్లు, ఉర్దూభాషలో కరపత్రాలు అచ్చువేసి, జావాలోని బ్రిటిషిండియా సైనికులకు వంచిపెడుతున్నట్లు బటేవియానుంచి రాయిటర్ విలేఖరి పంపినవార్తవల్ల తెలుస్తోంది.

శాంతి భద్రతలను కాపాడడం ప్రజాస్వామికవాదులకే ప్రయోజనమని డాక్టర్ సోకార్నో బటేవియా బాహ్యప్రాంతాలలో ప్రయాణిస్తూ ప్రజలకు నచ్చచెప్పినాడు.

ఇండోనీషియా ప్రజలకు ప్రతికూలంగా కొందరు దుష్ప్రచారం సాగిస్తుండడం వల్ల ఈనలుగురు స్వాతంత్ర్యోద్యమనాయకులూ ఇంత వేగిరం ఆహ్వానించవలసి వచ్చిందనీ, అన్నిజాతులలోని సహృదయస్త్రీ పురుషులందరికీ ఈ ఆహ్వానం వర్తిస్తుందనీ డాక్టర్ సోకార్నో అన్నాడు.

'భారత, చైనా, ఆస్ట్రేలియా, ఫిలిప్పీన్స్ దేశాలు మాకు ఇరుగు పొరుగున ఉన్నాయి కనక జావాలో జరుగుతున్న సంఘటనతో ఆదేశాలకు ఎక్కువ ప్రసక్తి ఉంటుంది. అంతేకాక స్వతంత్ర ప్రపంచ స్థాపనకు తాముచేసిన అద్భుత కృషివల్ల పసిఫిక్ దేశాలలో ఇటీవల కళ్లు తెరిచినవారికి నాయకత్వం వహించి, ప్రజాస్వామిక ప్రభుత్వస్థాపన ప్రయత్నంలో తోడ్పడే హక్కును ఈ నాయకులు తమంతట తామే సంపాదించుకున్నారు.

పండిత నెహ్రూ ప్రస్తుతి

'పండిత నెహ్రూ ఒక్క భారతదేశానికి మాత్రమే వరప్రసాదంకాదు. ఆసియాలోని ఈతరపు ఉన్నత పురుషులలో ఆయనొక్కడు. సంస్కృతి, అంతర్జాతీయ సద్భావం మొదలైన విషయాలలో ఆయనచేసే కృషి, భవిష్యత్ప్రపంచానికి రూపు రేఖలు దిద్దడంలో ఎంతో ప్రాధాన్యం వహించక మానదు.' అని డాక్టర్ సోకార్నో అన్నాడు.

రేవు ప్రాంతాలలో 7 వేల మంది కూలీలు సమ్మెకట్టారు. తమచ్చి ఓడలలో సరుకులు వేయడానికి వారు నిరాకరించారు. బ్రిటిషు ఓడలలోని సరుకులను దింపడానికి మాత్రం వారు తమ సంసిద్ధతను తెలియచేశారు. నెదర్లాండ్స్ అధికారులు సమ్మెనాయకులను రేపటిరోజున కలుసుకోవడానికి సమ్మతించారు.

లూటింగులు జరగకుండా చేయాలనీ, ప్రజాస్వామిక పక్షంనాయకుల సలహాకు ప్రతికూలంగా ప్రజలు ఏమీ చేయకుండా చూడాలనీ, జాతీయ నాయకుల పేర్లను అక్రమంగా ఉపయోగించడం, వార్తాకరపత్రాలు వేయడం కూడదనీ, డాక్టర్ సోకార్నో బ్రిటిష్ సైనికాధికారులతో మాట్లాడుతూ దీవిలో డచ్చివారి సేనలు ఉండడానికి ఇండోనీషియనులు అభ్యంతరం తెలిపారు గాని, బ్రిటిషు బలగాలు దిగడానికి కాదని చెప్పాడనీ హెచ్చరించే పోస్టర్లు దీవి అంతటా కనపడుతున్నాయి.

సురాబాయాలో జపాన్ కెంపాయ్ (రహస్యదళం) కి చెందినవారి నందరినీ ఇండోనీషియనులు అరెస్టుచేశారు. జపాన్ వారిని 6 టాంకులూ, ఇంకా చాలాకవచ

2 వ పేజీ చూడుడు

'కాంగ్రెసునే అనుసరించండి'

ముస్లింలకు మౌలానా ఆజాద్ సలహా

ఆత్మగౌరవం నిలుపుకునేమార్గంచెప్పరూ?

పండిత నెహ్రూకు జపాన్ వార్తాసంస్థ వేడికోలు

అలహాబాద్, అక్టోబర్ 7: ఆత్మగౌరవం నిలుపుకునేందుకు జపాన్ ఏమిచేయాలో సలహా ఇవ్వవలసిందంటూ జపాన్ వార్తాసంస్థ, అమెరికా అసోసియేటెడ్ ప్రెస్ ద్వారా, పండిత నెహ్రూను అర్థించినట్లు లక్నోనుంచి వచ్చిన ఒక వార్తవల్ల తెలుస్తోంది.

లాహోర్, అక్టోబరు 7: నేటి సాయంత్రము పంజాబ్ జాతీయ ముస్లింలు ఏర్పరిచిన స్వాగత విందుసందర్భాన, రాష్ట్రపతి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ ఉర్దూలో ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:

"కాంగ్రెసు నిర్దేశించిన విధానము నను సరించినట్లయితేనే జాతీయ ముస్లింల భవిష్యత్తు సురక్షితము కాగలదు. భారత రాజకీయోద్యమము అనేక మజిలీలనుండా ముందుకు నడుస్తూ వచ్చింది. మనము యాత్ర ప్రారంభించి యాభై ఏళ్లయింది. ఇప్పుడు చివరి మజలీ చేరుకున్నాము. ఇక గమ్యస్థానము ఎక్కువదూరంలో లేదు. మనమీ కంటకిత పథంలో నడుస్తూ అనేక బాధలను అనేక క్లేశాలను అతిక్రమించాము. అయినప్పటికీ ప్రతికూలము లక్ష్యమువైపుకే ముందడుగువేస్తూ వచ్చాము, గమనము చేరుకుంటున్న ఈసమయంలో పాతసమస్యలనూర్చి చర్చలుకాని వివాదములుకాని ఇప్పుడు అప్రస్తుతము. ఇక అంత్యలక్ష్యముపై దృష్టినిలపండి. ఇప్పటి రాజకీయ పరిస్థితులలో అనేక జటిల విషయాలున్నై, నిజమే. ఒకసంస్థమీద ఇంకొక సంస్థకు అనుమానము, అవిశ్వాసము. ముస్లింల మనస్సులలోకూడా ఆశంక, అనుమానము లేకపోలేదు. దేశభవిష్యత్తు విషయమై వీరికికల ఆశంకలను తొలగించవలసియున్నది.

భవిష్యచ్ఛాయ భారతదేశంలో ముస్లింలకూడా ఏమిటి? ముస్లింలకు కీడొనర్చేదేది? మేలుచేసేదేది? తమ భవిష్యత్తు కాపాడుకోవలెనంటే ముస్లిం లేమి చెయ్యాలి? మనము హృదయ పూర్వకంగా చిత్తశుద్ధితో ఆలోచించినట్లయితే ఈ ప్రశ్నలకు సమాధానం కొరకి తీరుతుంది.

మనకు సత్యాసత్యాలను తెలియజేసే గీటురాయి ఏది? ముస్లింలు కాంగ్రెసు నిర్దేశిస్తున్న బాటమీద నడిచి, ఈ సద్ధతిన తమ భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందో లేకో చూచుకోవలసి, ముస్లింల చేతులో

2 పేజీ చూడుడు

"ప్రజాభీష్టాన్ని అనుసరించే ప్రాదేశికసమస్యల పరిష్కారం"

విదేశమంత్రుల సభలో అమెరికావాదన వివరణ

న్యూయార్కు, అక్టోబరు 7: లండన్ విదేశమంత్రుల సమావేశంలో జరిగిన మరికొన్ని విషయాలను జాన్ ఫాస్టర్ డల్స్ కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ రేడియో ద్వారా తెలియజేస్తున్నాడు. ఫాస్టర్ డల్స్ లండన్‌లో అమెరికా విదేశమంత్రి జేమ్స్‌బైరన్స్‌కు సలహాదారుగా పని చేశాడు.

అమెరికన్ ప్రతినిధి ఈ ముఖ్యోద్దేశాలతో పనిచేసినట్లు ఇతడు తెలుపుతున్నాడు: "ప్రాదేశిక పరిష్కారాలు సాధ్యమైనంతవరకు ఆయా ప్రదేశాలలోని ప్రజాభీష్టాన్ని అనుసరించి జరగాలి. ప్రజాక్షేమాభిలాషే ముఖ్యమైనట్టిది. మిగతా ఆర్థిక, మిలిటరీ విషయాలన్నిటినీ ఆతర్వాతనే పరిగణించవలసి వుంటుంది. ఈ సూత్రాన్ని ఆచరణలో పెట్టవలంటే, కొంతవరకు ప్రాదేశిక మార్పులు అవసరమే. కాని, ట్రిస్టీలోని ఇటాలియన్ జనాభాను యుగోస్లావియా అధికారం కిందికి మార్చడానికి వీల్లేదు. ఇది మొదటి విషయం; అంతర్జాతీయ హక్కులబిల్లు అనుసరించే, ఒడంబడికలుజరగాలన్నది రెండవవిషయం.

వలసరాజ్య ప్రజలక్షేమాన్నిదృష్టిలో పుంచుకొనే వలసల సమస్యను పరిష్కరించవలసివుంటుంది. ఇది మూడవ విషయం. నిర్ణీత కాలపరిమితిలో వలసరాజ్యాలకు స్వాతంత్ర్యం ఇవ్వాలని మేము ప్రతిపాదించాము. స్వాతంత్ర్యాన్ని స్థాపించే లోపుగా వలసలను ఏ ఒక రాజ్య ధర్మకర్తృత్వం కిందనో ఉంచక, మిత్రరాజ్య ధర్మకర్తృత్వం కింద వుంచడం ఆవశ్యకమని ప్రతిపాదించాము. ప్రముఖ రాజ్యాల మధ్య వలసరాజ్య స్థాపనకోసం ఘోరసంఘర్షణ జరగకుండా వుండాలంటే, ఇంకొక్కటే పద్ధతి. ఈ అంశాన్ని పాటించక పోయినట్లయితే, ఉత్తరాఫ్రికాలోని ఇటలీ వలసల విషయమై ఏర్పడిన పోటాపోటీలను పరిష్కరించడానికి పద్ధతే లేదని చెప్పవలసి వుంటుంది.

నిన్న మొన్నటికరకు మనకుశత్రురాజ్యా

(2 పేజీ చూడుడు)

ఎన్నికలతోఅధికారంప్రజలవశంకాకపోతే కాంగ్రెసుమరొక ఉద్యమం ప్రారంభిస్తుంది

పండిత నెహ్రూ ప్రకటన

లక్నో, అక్టోబర్ 7: యు. పి. రాష్ట్రశాసనసభ ఎన్నికలను నిర్వహించడానికి ఈరోజు జరిగిన కాంగ్రెస్‌కమిటీ సమావేశంలో పార్లమెంటరీబోర్డును ఏర్పాటుచేశారు. దీనిలో పండిట్ గోవిందవల్లభ్‌పంత్, శ్రీ కృష్ణదత్త పాలీవాల్, ఆచార్య నరేంద్రదేవ్, సంపూర్ణానంద్, రఫీ అహమ్మద్ కిద్వాయ్ (సమావేశకర్త) గారలు సభ్యులు.

శాసనసభల ఎన్నికలను గురించి పండిట్ జవహర్లాల్‌నెహ్రూ ఈ సమావేశంలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాడు. ఏ. ఐ. సి. సి. తీర్మానాన్ని అనుసరించి, రానున్న ఎన్నికలలో పోటీ చేయడానికి రాష్ట్రకాంగ్రెసు కమిటీ నిర్ణయించిందనీ, అభ్యర్థులను నియోగిస్తుందనీ, పోటీచేసే అభ్యర్థులందరూ కాంగ్రెసు ఆశయాలను, లక్ష్యాలను, విధానాన్ని ముఖ్యంగా "క్విట్ ఇండియా" తీర్మానాన్ని బలపరిచేవారై వుండాలనీ నెహ్రూ ఈ తీర్మానంలో ఉద్ఘాటించాడు. అభ్యర్థులు కాంగ్రెస్ ఎలక్షన్‌బోర్డు నిర్ణయాలకు కట్టుబడివుండి, ప్రమాణపత్రాలపై సంతకాలు చేయాలని కూడా చెప్పాడు. ఈ క్లిష్టసమయంలో కాంగ్రెసు వారందరూ మంచి కట్టుబాటులో పనిచేస్తారని తాను ఆశిస్తున్నట్లు జవహర్లాల్ తెలియజేశాడు.

ఎన్నికల ప్రచారంనిమిత్తం, తదితర కార్యకలాపాలనిమిత్తం రాష్ట్రప్రజలు కాంగ్రెసుకు విరివిగా ఎలాగలుఇవ్వడం అవసరమని పురుషోత్తమదాసు టాండన్‌గారు మరొక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

పండిట్ పంత్ ఈ తీర్మానాన్నిగురించి ప్రసంగిస్తూ ఎన్నికలద్వారా భారతప్రజలకు పరిపాలనాధికారం వశపడక పోయినట్లయితే, కాంగ్రెస్ మరొకఉద్యమాన్ని ప్రారంభిస్తుందని తెలియజేశారు.

పంత్‌గారు ఇలాకూడాప్రసంగించారు: "కాంగ్రెసు తగిన కట్టుబాటుతో తన బలాన్ని అంతా ఉపయోగించి ఈ ఎన్నికలలో అఖండ విజయాన్ని సాధించాలి."

టాండనుగారి తీర్మానం సెగ్గింది.

రాజామహేంద్రప్రతాప్‌గారు ప్రపంచ సమస్యలన్నిటిని గురించి మరొక తీర్మానాన్ని సభ్యులు ఆమోదించారు. దీనిని యుద్ధదృష్టిగా విచారించే పక్షములో ఎట్టి సౌకర్యాలను కలిగించబోతున్నదని కూడా ఈ తీర్మానం ద్వారా ఇండియాలోని అమెరికను ప్రతినిధిని ప్రశ్నిస్తున్నారు.

ఆరబ్బీవారిని తోసివేసి పాలస్తీనా సమస్యను పరిష్కరించడానికి వీలులేదని మరొక తీర్మానం చేశారు.

ముస్లిం విరాళం

పంజాబు కాంగ్రెస్ ఎన్నికల నిమిత్తం ఒక ముస్లిం ప్రముఖుడు (పేరు చెప్పడానికి ఇతడు ఇష్టపడడంలేదు) రు. 5000 ల విరాళం ఇచ్చాడు.

కేంద్రఅసెంబ్లీ ఎన్నికలు

నామినేషన్లు 27 అక్టోబరు

పోలింగు డిశంబరు 1

మనరాసు, అక్టోబర్ 8: ప్రభుత్వం వారు యిట్లు ప్రకటించుచున్నారు:

కేంద్ర అసెంబ్లీ యెన్నికలకు తేదీలు ప్రభుత్వంవారు యిట్లు నిర్ణయించిరి:

అభ్యర్థుల నామినేషను అక్టోబర్ 27 లోగా (స్క్రూటినీ అక్టోబర్ 29 పోలింగు — డిశంబరు 1 వ తేదీ.

రాష్ట్రీయ శాసనసభల ఎన్నికల సందర్భమున గూడూరు, ప. తీరపు భూస్వాముల నియోజకవర్గముల జాబితాలను గూడ పరిశీలించుటకు ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి.

1945 అక్టోబరు 7 మొదలు 22 వరకు

మైసూరు దసరా ప్రదర్శనశాల

యందు

నెం. G-28 మా సైబాల్ CIBOL స్టాలును దర్శింపుడు.

CIBOL సైబాల్ (రిజిస్టర్డు)

గజ్జి, దురద, పొక్కులు, యెగ్జిమా, మొటిమలు మొదలయినవాటికి శ్రేష్ఠమయిన నివారిణి.

THE SOUTH INDIAN MFG. CO., MADURA.

రా జా స్నో

మొటిమలు లేకుండాచేసి ముఖలావణ్యము పెంపొందించును.

రా జా స్నో హెయిర్ ఆయిల్

మెదడుకు చల్లదనము చేకూర్చును. పట్టువంటి మెత్తని కురులను పెంచును.

గంటల పంచాంగం

పార్థివ సం॥ ఆశ్వయుజ సు॥ తృతీయ
1945 సం॥ అక్టో 9 మంగళవారం
మం॥ తృ సు 3-48 వి॥ రా॥ 1-56 శే॥ వర్జ్యం ఉ 7-21 కు.
సు॥ దనిష్ఠ అక్టో 10 బుధవారం
సు॥ ఉ 5-15 అమృ॥ తె 1-18 శే॥ వర్జ్యం ఉ 8 4 కు

ఆంధ్రపత్రిక
పార్థివ సం॥ ఆశ్వయుజ సు॥ తృతీయ
మంగళవారము

భారత పరిశ్రమలరక్షణ

ఆర్థికఅభివృద్ధి వేగముగా జరుగని పక్షములో భారతదేశమునకు ఎట్టి స్థితి దాపురించునో కూడా తెలియదంటూ పండిట్ జవహర్‌లాలు నెహ్రూ గతమా సాంతమున భారత పరిశ్రమల అభివృద్ధికి ఒక పథకమును వెల్లడించారు. సోషలిస్టు పద్ధతులననుసరించి పరిశ్రమల అభివృద్ధికి పథకములు ఏర్పడవలెనని సూచించారు. భారీ పరిశ్రమల వలన కుటీర పరిశ్రమలు దెబ్బతిని పోరాదని, అట్టి పోటీని నివారించుటకుగాను ఆయా పరిశ్రమలపై యాజమాన్యము ప్రభుత్వమునకే ఉండవలెననీ అన్నారు.

భారత పరిశ్రమల అభివృద్ధికి, ప్రజల జీవిత ప్రమాణమును హెచ్చించుటకు వివిధ వర్గములు తమ తమ దృక్పథముల ననుసరించి పథకములు తయారు చేసినారు. అనధికారులు తయారు చేసిన పథకములలో బొంబాయి పథకము విశేషప్రచారము పొందినది. ఇందుకు ప్రతిగ ఆచార్య అగర్వాలాగారు "గాంధీయపథకము" నొకదానిని తయారుచేసినారు పండిట్ నెహ్రూ ఈ రెంటికి మధ్యమార్గముగ వేరొక పథకమును సూచించుచున్నారు. ప్రభుత్వమువారి యుద్ధానంతర పునర్నిర్మాణ పథకము బొంబాయి పథకమునకు సన్నిహితముగ నున్నది. ఈ పథకము ప్రాచీన గ్రామ్య ఆర్థికవ్యవస్థను పునరుద్ధరింపజాలదు. కేవలము పాశ్చాత్యపథకముల అనుసరణమేయగుటవలన నేడాదేశముల నెదుర్కొనుచున్న నిరుద్యోగము, అనారోగ్యము, అంతర్జాతీయ విక్రయశాలల కొరకు వాంఛనీయముగానట్టి, ప్రమాదభరితమైన పోటీలనే భారతదేశమున్నూ ఎదుర్కొనవలసినచ్చును.

యుద్ధము ముగిసినది. యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమములు పెద్దఎత్తున ప్రారంభము కాలేదు. కొత్త యంత్రాగారములనెలకొల్పుటకుగాని, ఉన్న యంత్రాలయముల వృద్ధి చేయుటకుగాని ప్రోత్సాహకరమగు ప్రయత్నములనైనను ప్రభుత్వము చేయుటలేదు. ప్రపంచ పర్యటనము చేసి పారిశ్రామిక కేంద్రముల పరిశీలించి, పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతో సంప్రతింపులు జరిపి తిరిగివచ్చిన భారతీయ పారిశ్రామికులు మరి రెండుసంవత్సరములవరకూ ఇతర దేశముల నుంచి ఉత్పత్తి యంత్రములు రాగల అవకాశములేదని ప్రకటించినారు. మొన్నటిదినము ప్రభుత్వ ప్లానింగ్ సభ్యులు దశాల్ గారు చేసిన ప్రకటన పైవిషయమును స్పష్టపరచుచున్నది. వీరున్నూ బ్రిటన్ అమెరికాలకు వెళ్లి ప్రభుత్వ ప్రతినిధులతో సంప్రతింపులు జరిపి వచ్చినారు. వీరి ప్రయత్నములు ఏవీ ఫలించలేదని వీరి ప్రకటనవల్లనే స్పష్టమైనది. ఈ ప్రకటనను పరిశీలించిన భారత పరిశ్రమల అభివృద్ధికి ఇంతవరకూ అంతరాయములుగ ఉంటూ వచ్చిన వేవీ తొలగలేదనీ, ఇంతట తొలగే అవకాశము లేదనీ కూడ స్పష్టమైనది. భారత దేశములోని బ్రిటిషు పెట్టుబడి రక్షణకు 1935 ఇండియా ఆక్టు నందలి క్లాజులను రద్దుచేయుటనుగురించి ఇండియా మంత్రితో జరిపిన సంప్రతింపులు కూడా నిష్ప్రయోజనమైనవని దశాల్ గారంగీకరించుచున్నారు.

ఈ క్లాజులు తొలగవలసిన అవసరమును, వీటి ననుసరించి ఇండియాలోని బ్రిటిషు పెట్టుబడికి రక్షణ లభ్యం అవుతూ ఉన్నంతవరకు భారత పరిశ్రమల అభివృద్ధికి గల నిరోధకాలు తొలగవని గత మార్చిలో కేంద్ర శాసనసభయందు మను సుబేదార్ ప్రభృతులు విస్పష్టము చేసినారు. ఈ పనిని సాధింపజాలక "యుద్ధకాలపు భారత పరిశ్రమలకు రక్షణ" ఇవ్వాలని ఒక టారిఫ్ బోర్డును ఏర్పాటుజేయనిచ్చయించినట్లు దశాల్ గారు ప్రకటించినారు. 1932 నాటి "ఇండో, బ్రిటిషు" వ్యాపార ఒడంబడిక రద్దుకాక, ఇండియా చట్టములోని ఈక్లాజులు ఇలాగే ఉన్నంతకాలమూ ఏ టారిఫ్‌బోర్డులు ఏర్పాటు చేసినా భారత పరిశ్రమలకు తగిన రక్షణ లభింపదు. టారిఫ్‌బోర్డుల గత చరిత్రను పరిశీలించినా ఇట్టి రక్షణ లభింపగలదను నమ్మకము కలుగుటలేదు. ఏదో చేస్తున్నామని చెప్పుకొనుటకు ఉపకరించునే గాని ఆశయసిద్ధి కిట్టి సంస్థలు ఎన్నడూ సాధన కాజాలవు.

అంతేగాక బ్రిటన్ తన సామ్రాజ్యాభిమానమును వదులుకొనుటలేదు. అమెరికాతో జరుపు బేరములందు ఇదే ప్రధానవిషయముగ పరిణమించినది. ఈస్థితిలో దశాల్ గారేర్పాటు చేయదలచిన టారిఫ్ బోర్డు భారతవ్యాపారాభివృద్ధికి ఎంతవరకు ప్రయోజనకారి కాగలదు అనేది సందేహాస్పదం.

పరిశ్రమలకు ఆర్థికసహాయం చేయడానికి కార్పొరేషనులను ఏర్పాటు చేయదలచినట్లు దలాలు గారు తెలిపియున్నారు. రాష్ట్రములలోనూ ఇలాంటి సంస్థల నెలకొల్పి భారీ పరిశ్రమలకే కాక కుటీరపరిశ్రమలకు కూడా ధనసహాయము లభించునట్లు చేసెదమని హామీ ఇచ్చినారు. పరదేశములనుండి ఉత్పత్తి సాధనములు రానప్పుడు కుటీరపరిశ్రమలప్రోత్సహించి వస్తువుల ఉత్పత్తిని ఎక్కువ చేయుటవసరము. ప్రభుత్వము వెంటనే ఈపనికి పూనుకొనవలెను.

విమానములు, నౌకలు, ఇత్యాది సామగ్రిని తయారుచేయుటకు ప్రభుత్వము సంకల్పించినది. భారతనౌకాపరిశ్రమ చరిత్రను పరిశీలించిన ప్రభుత్వము ఎన్నడూ ఈ పరిశ్రమను ప్రోత్సహించకపోవుటేగాక, అభివృద్ధికి అనుకూలము గానట్టి అవాంతరములు కలిగించుచున్నట్లు ఋజువగుచున్నది. ఈ నాటికైననూ, ఈ దేశమున ఈపరిశ్రమల నెలకొల్పవలసిన అవసరమును గుర్తించి నందుకు ప్రభుత్వసభ్యుని అభినందింపవచ్చును. ఇదే, ఈసంకల్పం కార్యరూపమును దాల్చుట కెన్ని దశాబ్దములు కట్టునో తెలియదు.

వీరుల కుటుంబాలకు ధనసహాయం

(1 వ పేజీ తరువాయి)

ఏ పవిత్రమైన, మహత్తరమైన స్వాతంత్ర్యోద్యమం ప్రజలను ఉత్తేజిత హృదయులను చేసందో, దేని సాధనకోసం అనేకమంది భారతీయులు ప్రాణాలను పైకం అర్పించి, ఘోరజీవిత భాగములు పడ్డారో, అట్టి ఉద్యమం ఎడల ఈ కమిటీ తనవిశ్చల సంకల్పాన్ని పునరుద్ఘాటించి, తిరిగి ప్రమాణ వచనాన్ని స్వీకరిస్తుంది. గతమూడు చరిత్రాత్మక సంవత్సరకాలములోనూ దేశప్రజలు నిర్వహించిన భూమికను జ్ఞప్తికితెచ్చుకొని గర్వపడుతున్నాము. 1942 ఆగస్టు తిరుగుబాటు దానంతటదే ఉద్భవించింది. ప్రత్యేకమైన ఉత్తర్వులనూ జారీచేయకుండానే ప్రారంభమైంది, సీతిత ప్రజానీకం ఆ నేతుహిమాచలమూ ఎదురుతిరిగింది."

గత 3 సం॥లో కాంగ్రెస్ బలం అపారంగా అభివృద్ధి చెందిందనీ, ఇప్పుడు నూతన యుగోదయమైనదనీ, దేశం పరిస్థితిని గమనించి జాగ్రత్తగా ముందడుగు వేయడం అవసరమనీ, మన స్వాతంత్ర్య లక్ష్యసాధనలో తొలగించవలసిన ఆటంకాలు, ప్రమాదాలు ఇంకా చాలా వున్నవనీ కూడా నెహ్రూ అన్నాడు.

రాజకీయ ఖైదీల విషయంలో సంపూర్ణ ఏకీభావం అవసరమనీ స్వల్ప పార్టీ విభేదాలలో యీ మనశక్తిని వృథాపుచ్చరాదనీ పార్లమెంటరీ బోర్డు నిర్ణయాలన్నిటికీ కట్టుబడి ఉండాలనీ కూడా హెచ్చరికచేశారు.

పండిట్ నెహ్రూ తీర్మానాన్ని సభ్యులు ఆమోదించారు.

అధికారఅత్యాచారం ఫలితంగా మరణించినవారి దేశసేవను శ్లాఘిస్తూ పురుషోత్తమదాస్ టాండన్ గారు మరొకతీర్మానాన్ని ప్రతిపాదించాడు. మిలిటరీ, పోలీసువారి కౌర్జన్యచర్యల కారణంగా మరణించినవారి కుటుంబాలకు సానుభూతిని తెలుపుతూ, తగినఅవకాశం లభ్యంకాగానే, ఆయాకుటుంబాలకు సాధ్యమైనంతవరకు నష్టపరిహారం ఇవ్వడానికి ఏర్పాట్లు జరుగుతవనికూడా టాండన్ గారు తమ తీర్మానంలో పొందుపరిచారు. ప్రభుత్వ జార్జ న్యాయాన్నీ, అధికార లంచగొండితనాన్నీ ఖండించారు. ఆర్. ఎస్. పండిట్, చంద్రభాన్‌గుప్తూరీ, యూసుఫ్ ఇమాం, తదితర కాంగ్రెస్‌వాదులమరణంపట్ల సంతాపాన్ని ప్రకటించారు. ఈతీర్మానాన్ని సభ్యులు ఆమోదించారు.

ప్రభుత్వపు మొండిపట్టును ఖండిస్తూ, మొన్నటి ఏ. ఐ. సి. సి. తీర్మానాన్ని బలపరుస్తూ శ్రీకృష్ణదత్త పాలీవాల్ గారు మరొకతీర్మానాన్ని ప్రతిపాదించారు. దాన్ని సభ్యులు ఆమోదించారు.

రాజకీయ ఖైదీలను దాక్షిణ్యరహితంగా చూస్తూన్నందుకు ఆక్షేపిస్తూ కృష్ణదేవ్ మాలవ్యా ఒక తీర్మానము, ఇండియన్ నేషనల్ ఆర్మీని ప్రభుత్వం యుద్ధఖైదీలుగానే భావించవలసి వుంటుందనీ మౌలానా హుసేన్ అహ్మద్ మాదానీ గారు మరొక తీర్మానము, ప్రభుత్వం గృహనిర్బంధనతీనీ, ఆహారాన్నీ ఇతర జాబితా పదార్థాలను ఇవ్వలేని అసమర్థస్థితిలో వున్నదని చంద్రభా ప్రతిపాదించగా, వాటినీ ఆమోదించారు.

రాష్ట్రపతి ఉపన్యాసం

(1 వ పేజీ తరువాయి)

ఉన్న ఆ గీటురాయి. ముస్లింల బాధలపట్ల విధి ముస్లిం సంస్థలు సూచిస్తున్న ఏ చికిత్సాకూడా ఉపయోగపడదని నా గత ముప్పైఏళ్ల అనుభవం పట్టి నమ్మకంగా చెప్పగలను. ఏదో ఆకర్షకమైన వివాదాల ద్వారా ముస్లింలను నాస్తవిక పరిస్థితుల నుంచి మరిపించలేము. వాస్తవికతను పురస్కరించుకొని పరీక్షించినచో మనబాట దేశ పరిధైన బాట అని తెలియగలదు. దృష్టి ముందు పరచిన పచ్చిక బయళ్లు చూచి ముస్లింలు కొలది కాలము పాటు బహుశ కానీ మోసపోరేని ఈ ఎడారిలో ఎండమావుల వెంటాకి వెంటాడి ఆమాయపచ్చిక బయలుచేరుకోలేక ముస్లింలు విఫలప్రయాసతో అల్లాడిపోగలరు. (హర్షధ్వానములు)

అందుచేతనే ముస్లింలను మన సభమున కాహ్వానించుచున్నాము. ఇక మాయా ప్రపంచమునుండి వాస్తవిక ప్రపంచములో ప్రవేశింపుము. ముస్లిం శ్రేయస్సును కాపాడగలమా అనే దేమన కొలబద్ద. స్వయం నిశ్చయసూత్రము అంగీకృతమైనది. ఇక అపమానములకు విచారాలకు తావులేదు."

ఉపన్యాస ప్రారంభంలో రాష్ట్రపతి ఇలా అన్నాడు: "కొన్ని అజెండాలవిషయాలగూర్చి పంజాబుకు రావలసివచ్చింది. బొంబాయిలో జ్వరపడి ఆరోగ్యము నానాటికి అదుపుతప్పుతున్నప్పటికి ఇక్కడికిరాక తప్పదనికాదు. కర్తవ్యమునుండి తప్పించుకోనజాలము. కర్తవ్యపాలనలో ప్రాణాన్నికూడా లెక్కచేయకూడదు. (హర్షము)

పంజాబుకాంగ్రెసు అధ్యక్షుడైన బాబా దాదూన్ ఘజ్నవీ రాష్ట్రపతికి స్వాగతమిచ్చాడు.

మదరాసు కౌన్సిలు ఎన్నికలు

ఓటరు జాబితాల సవరణ తేదీలు

మదరాసు, అక్టోబరు 7: మదరాసు కౌన్సిలు ఓటరు జాబితాలు మూడేండ్లక్రింటట తయారయినవి. గనుక, మూడేండ్లకోసారి ఎన్నికలు జరుగవలసిన పద్ధతి ప్రకారం ఎన్నికలు తిరిగి జరుగవలసిన యీ దినున నియోజకవర్గముల నుండియు, ఖాళీలు యేర్పడిన స్థానములనుండియు, ఓటరుల జాబితాలను సవరింపవలసిందిగా దరఖాస్తులను పంపమని గవర్నరుగారు కోరుచున్నారు. ఎవరైనను సరే లేఖమూలకంగా, ఓటరుల జాబితా సవరించమని దరఖాస్తు ప్రతిని- వర్గంగూర్చి పంపవలెను. అక్టోబరు 31 తేదీలోగా అట్టి దరఖాస్తులు రిజిస్ట్రేషను ఆఫీసరులకి అందాలి. ఈ సవరణబట్టి యీదినున తేదీలు నిర్ణయించబడెను:—

ప్రిలిమినరీ జాబితా ప్రకటన డిశంబరు 14, ఆక్షేపణలు తెల్పుట,—డిశంబరు 28 ఆక్షేపణలు హక్కుల ప్రకటన—డిశంబరు 31, సవరణాధికారుల సమావేశము, జనవరి 8, తీసలు జాబితా ప్రకటన - జనవరి 29.

నియోజకవర్గాలు:—మదరాసు నగర-మదరాసు కలక్టరు. రి. ఆ. విశాఖపట్నం, తూ. గోదావరి, ప. గోదావరి, గుంటూరు, అనంతపురం, చిత్తూరు, తంజావూరు, తిరుచునాపల్లి, రామ్నాడు, కోయంబతూరు, నీలగిరి, మధుర వీటికి ఆఫీసర్లు రిజిస్ట్రేషన్ డివిజనలు ఆఫీసర్లు.

మ. నియోజకవర్గాలు:—మదరాసు ఉత్తర సెంట్రలు, మదరాసు దక్షిణం, మదరాసు ప. తీరం. మదరాసు వ. సెంట్రలు, కలక్టరులు రి. ఆ. దేశీయ క్రైస్తవులు రాష్ట్రమంతటా జిల్లా కలక్టరులే. రి. ఆఫీసర్లు.

పోస్టాఫీసు ఇనస్పెక్టర్లు

మదరాసు ప్రభుత్వంవారు చన్నరాష్ట్రాన్ని ఎనిమిది భాగాలుగా విభజించి 8 గురు పోస్టాఫీసు ఇనస్పెక్టరులను నియమించిరి.

బెజవాడలో కృష్ణ, గుంటూరు, ప. గోదావరి జిల్లాలకు భీమవరం అర్ డి. ఒ. గానున్న మ. అమారుద్దీనుగారిని,

నెల్లూరులో, నెల్లూరు చిత్తూరు కడపజిల్లాలకు ఎస్. అబ్దులు ఖాదిరిగారిని (డిప్టీ రిజిస్ట్రారు.)

అనంతపూరులో ఆ జిల్లా బళ్లారి కర్నూలు జిల్లాలకు వి. కె. అబ్దుకాదర్ (డిప్టీ రిజిస్ట్రారు) గారిని,

విశాఖలో, విశాఖ తూ. గోదావరి జిల్లాలకు ఎం. సుందరశివరావు (డిప్టీ రిజిస్ట్రారు) గారిని,

మదరాసులో మదరాసు సంగల్పటు ద. ఆర్కాటు లపరా. బ., శ్రీనివాసయ్యంగారిని నియమించిరి.

డా॥ కె. జి. కృష్ణస్వామిగారు, మదరాసునుండి ఆంధ్ర మెడికలు కాలేజి వర్జరీ ప్రొఫెసరుగ మార్చబడిరి.

టి. గోవిందమీననుగారు విద్యాఆరోగ్య శాఖ అసిస్టెంటు కార్యదర్శిగ నియమింపబడిరి.

ఈ దినున పోలీసు ఇన్‌స్పెక్టర్లు ఆయాచోట్ల పోలీసు డిప్టీ సూపరింటెండెంటుగా నియమింపబడిరి: —

మ. అహమదు మొహీఉద్దీనుగారు కర్నూలు. వి. పోథినాథ్రినాయుడుగారు — నెల్లూరు కె. శేషుమాధవమీననుగారు — అనంత.

ది. బ., యన్. గోవిందరాజయ్యంగారు, ఇరిగేషను శాఖ ఇంజనీరు అక్టోబరు 9 నుండి వారం రోజులు సెలవు పొందగలిగిరి.

బి. వి. శేషగిరిరావుగారు, ప. గోదావరి డిప్టీ కలక్టరుగ నియమింపబడిరి.

ఎలక్ట్రిసిటీ బోర్డు

చన్నరాష్ట్రానికొక ఎలక్ట్రిసిటీబోర్డు స్థాపించుటకు ప్రభుత్వంవారు యోచిస్తున్నారని తెలియుచున్నది. గ్రామాలందు వ్యవసాయానికి, పరిశ్రమలకు చవుకగ విద్యుచ్ఛక్తిని యిచ్చేందుకు సదుపాయములు చేయుటకును, ఎలక్ట్రిసిటీ ప్రాజెక్టులు అమలుజరుపుటయందు యితర రాష్ట్రముల సహకారమును బడయుటకును యీబోర్డు ఉద్దేశింపబడినది. ప్రతిరాష్ట్రంలో యిటువంటివి నియమించాలని కేంద్రప్రభుత్వం వారు సూచించిరి.

చేనేతవస్త్రాల ఎగుమతి కంట్రోలు నిబంధనలు యీవారం గజటులో ప్రకటించబడినవి.

తిరువాంకూరు విద్యావిధానం

మదరాసులో శ్రోత్రియ సేవ్రడివరాష్ట్రీయకూటమికు భండియనుఅసోసియేషను మదరాసు శాఖ పురుషోటి కాన్వెంటులో ఎం. రత్నస్వామిగారి అధ్యక్షతను సభ చేసి, తిరువాంకూరు ప్రభుత్వంవారి విద్యావిధానం మతద్రోహపు నష్టదాయకమని నిరసించుచు తీర్మానించెను.

పండిట్ నెహ్రూకు ఆహ్వానం

(1-వ పేజీ తరువాయి)

శకటులూ ఇండోనీషియనులు కనపరుచుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకొరకు బలేవిగూపుగల విమాన ప్రయాణ సౌకర్యానికి విఘాతం కలిగింది.

బ్రిటిష్ ప్రధానికి బ్రాంక్వే లేఖ

'ప్రాచ్యదేశాల ప్రజలకు, ప్రజాస్వామిక స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కలిగి ఉండే హక్కు ఉన్నదని స్థిరమైన బ్రిటిష్ ప్రభుత్వం ఒక 'అసందిగ్ధ ప్రకటన' చేయాలని బ్రిటిష్ ఇండిపెండెంట్ లేబర్ పార్టీ రాజకీయ కార్యదర్శి ఫెన్నర్ బ్రాంక్వే బ్రిటిష్ ప్రధాని అట్లీకి ఒక లేఖ వ్రాశాడు.

భారతదేశం స్వాతంత్ర్యపౌండేషన్కు కలిగి ఉన్నదని అంగీకరించవలసినట్లు బ్రిటిష్ ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించి, ప్రస్తుతం ఉన్న దురభిప్రాయాలను పారద్రోలాలని ఆయన ఆ ఉత్తరంలో వ్రాశాడు.

అన్నామ్, జావాలనుంచి వస్తున్న వార్తలనుబట్టి బ్రిటిషు ప్రభుత్వం, ఆయా దేశాల ప్రజల స్వాతంత్ర్యోద్యమాలను అణచివేసి ఫ్రెంచి, డచ్చి ప్రభుత్వాలు సులభంగా నెట్టుకు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు కనపడుతోందనీ, జావాలో జాతీయపక్షంవారు ప్రభుత్వం ఏర్పాటు చేయగా, ఆ ప్రభుత్వం పని చేయకుండా చేసేందుకుగాను జావాను 'ఆక్రమించ' వలసిందని మౌంట్ బాటన్ ఉత్తరువుచేసినట్లు తెలిసిందనీ ప్రాచ్యంలో జరుగుతున్న ఈచర్యల ఫలితం చాలా దూరం నెడుతుందనీ, బ్రిటనూ, మిత్రదేశాలూ ప్రాచ్య ప్రజల స్వాతంత్ర్యానికి ప్రతికూలులనే, బ్రిటన్లో లోగడ ఉన్న సామ్రాజ్యవాద ప్రభుత్వానికీ, ఇప్పుడు ఉన్న లేబర్ ప్రభుత్వానికీ విధానంలో తేడా ఏమీ లేదు, అన్న అభిప్రాయం కలుగుతుందనీ, ముఖ్యంగా భారతదేశంలో ప్రధానీ, సైప్రాయీ చేసిన ప్రతిపాదనలకు ప్రాతికూల్యం ప్రబలుతుందనీ బ్రాంక్వే ఆ లేఖలో వ్రాశాడు.

వార్తలను, ఉన్నవాటిని ఉన్నట్లు, నమ్మవద్దు

ప్రధాని అట్లీ బ్రాంక్వేకు జవాబు వ్రాస్తూ, వార్తలను ఉన్నవాటిని ఉన్నట్లు నమ్మరాదనీ, ప్రభుత్వం ఎప్పుడూ కూడా తాను పెట్టుకొన్న సిద్ధాంతాలకు కట్టుబడి వుంటుందనీ, ప్రజాస్వామికోద్యమం అని చెప్పబడే వుంటుందనీ, ప్రజాస్వామికోద్యమం అని చెప్పబడేవాటి నన్నిటిని నిజమనుకోరాదనీ అన్నాడు.

తర్వాత, బ్రాంక్వే అట్లీకి ఇంకొక ఉత్తరం వ్రాస్తూ అన్నామ్, జావాలలోని అంతఃకలహాలలో బ్రిటిష్ సేనలు పాల్గొనవని ప్రభుత్వం ప్రకటించినందుకు సంతోషం వెల్లడించాడు.

పిలిప్పీన్స్ నాయకుని సానుభూతి, ఉత్కంఠ

సెవర్లాండ్స్ ఈస్టు ఇండీస్ స్వాతంత్ర్యంకోసం ఇండోనీషియనులు చేస్తున్న కృషిని తాను సానుభూతితోనూ ఉత్కంఠతోనూ గమనిస్తున్నట్లు ఫిలిప్పీన్స్ కామన్‌వెల్త్ కమీషనర్ బ్రిగేడియర్ జనరల్ కార్లోస్ రోములో అన్నాడని. అమెరికా అసోసియేటెడ్ ప్రెస్ వార్త.

ఇండోనీషియనులు పోరాడుతున్నది, జపాన్ వారు చెప్పే మాదిరి స్వాతంత్ర్యంకోసం కాదనీ, ఫిలిప్పీన్స్ మాదిరిగానే స్వయంనిర్ణయ హక్కుకోసం, జాతీయ ప్రతిష్టకోసం వారు పోరాడుతున్నారనీ, ఆగ్నేయ ఆసియాలోని మిగతా దేశాలతో సమాన భాగాన వ్యవహరించేసుస్థిరమైన ప్రపంచ నిర్మాణంలో పాల్గొనే అవకాశాలు వారికి లభిస్తుందనే తన బోటివారి ఆశయమనీ ఆయన అన్నాడట.

బ్రిటిష్‌వారికి ఇండోనీషియన్ల హామీ

1945 సెప్టెంబరు 17 న ఏర్పడిన స్వతంత్ర ఇండోనీషియా ప్రజాస్వామికం ప్రజాసత్తాక సూత్రాలమీదా, సాంఘిక సూత్రాలమీదనే ఆధారపడి పని చేస్తుందనీ ఇండోనీషియా జాతీయప్రభుత్వ విదేశాంగమంత్రి సోధ్యార్తో ఫెన్నర్ బ్రాంక్వేకు ఒకసందేశం పంపుతూ తెలియచేశాడు.

ఇండోనీషియను దళపతికి దస్పతం చేయుటకుగాను బ్రిటిష్ బలగాలు ఉపయోగింపబడు సందర్భం కలుగుతుందనీ అడ్మిరల్ లేఖ వ్రాసినందుకు సోధ్యార్తో బ్రాంక్వేకు కృతజ్ఞతలు తెల్పాడు. ఇండోనీషియన్ల ఏకైక లక్ష్యం స్వాతంత్ర్యం, స్వయంనిర్ణయ హక్కు సూత్రమేనని ఆయన ఉద్ఘాటించాడు. ఈ సందేశాన్ని బాండుంగ్ రేడియో ద్వారా ప్రసారం చేశాడు.

హిట్లరు నిర్బంధాన్ని సహించే వ్యక్తికాడు

ఒక జర్మన్ స్త్రీ నమ్మకం

హాంబోర్డు (జర్మనీ) అక్టోబరు 7: హిట్లరు యింకా బ్రతికేఉన్నాడని నమ్మటానికి ఆధారం కలదని ఐసెన్‌హోవర్ ప్రకటించిన 24 గంటలలోగా ఆ విషయం తాను నమ్మనని హిట్లరుతో బాగా పరిచయం కలిగిన ఫ్రామరిగూ డ్రీసన్ అను 61 యేండ్ల జర్మన్ స్త్రీ యీవాళ చెప్పింది. ఈమె రైన్‌నది మీద గల బాడ్‌గోడెస్బర్గు అను పట్టణంలో ఒక హోటలు యజమానురాలు. మ్యూనిక్ సమావేశం ముందు నెలిలే ఛేంబర్లేను నెనుక 1938 సం॥లో హిట్లరును యీ హోటలు నందే కలుసుకున్నాడు. హిట్లరు నిర్బంధమును సహించే వ్యక్తికాడని ఆమె అభిప్రాయం తెలిపింది. 1925 సం॥ నుంచి తరుచుగా తనహోటలుకు అతిథిగావచ్చిన హిట్లరు ఖైదీగా చిక్కుటకు బదులు తన ప్రాణమే త్యజించియుండునని ఆమె అన్నది.

ఈ వ్రాబ్రాన్ కూడా తనకు చాలా పరిచయంకల స్త్రీ అనిన్నీ ఆమెకూడా చనిపోయేయుండుననిన్నీ ఫ్రాడ్రీసన్ నుడివెను. ఈ వాయను హిట్లరును వివాహం చేసుకొన్నారని 'మ్యూనిక్'లో చాలామంది అభిప్రాయపడుచున్నప్పటికీ ఆ సంగతి తాను విశ్వసించడం లేదనీ అయినా వారు ఉభయులు కలిసియుండిరనే విషయం మాత్రం తనకు తెలుసుననీ ఆమె తెలిపినది.

యూరోపుదండయాత్రకు ముందు ఒకరోజు హిట్లరు చాలా సంతోషంతో ఉండి ఎప్పుడు మద్యపానం చేయని ఆయన ఆరోజు ఒక గ్లాసు పుచ్చుకున్నాడనీ ఫ్రాడ్రీసన్ అను స్త్రీ తెలుపుతోంది. తన వేగులవారు వేసిన అంచనా ప్రకారం యూరోపు దండయాత్ర ఆరోజున జరిగియుండవలసినదనీ అలా జరగకపోయినందున హిట్లరు పరమానంద భరితుడైనాడనీ ఆమె నుడివెను. కాని ఆ మరుసటిరోజునే దండయాత్ర జరిగినదనీ అపుడు హిట్లరు తన బర్గాప్ భవనమును నిర్ణీత సమయమునకంటే ఒక అరగంట ఆలస్యంగా వదిలినాడనీ యీ విధంగా హిట్లరు తన జీవితంలో ఎన్నడూ ఆలస్యం చేయలేదనీ ఆమె చెప్పింది.

సైగాన్‌లో యుద్ధజ్వాలలు ఎక్కువైనవి రేగవచ్చు

సంధివిరామ సమయంలో ఉభయపక్షాల సంసిద్ధత

లండన్, అక్టోబర్ 7: సైగాన్‌లో నాలుగురోజులుగా సద్దుమణిగి ఉంది. ఇప్పుడు ఏపక్షంవారు ఒక్కకాల్పుకాల్చినా యుద్ధం మళ్ళీ ప్రజ్వరిల్లుతుంది అని ఒక పత్రికా విలేఖరి వ్రాశాడు.

15 వేలమంది అన్నామ్ దేశీయులు నగరంవెలుపల, తెరిపిలేకుండా కుండలతో పోస్తున్నట్లు కురుస్తున్న వర్షంలో నిరీక్షిస్తున్నారు.

నగరంలో అన్నామ్ దేశీయుల అతివాదపక్షమైన వీట్‌మిన్హ్ సంస్థ ప్రతినిధులు ముస్తుకు ఫ్రెంచి అధికారులతో సంప్రతింపుల నిమిత్తం నిరీక్షిస్తున్నారు.

అన్నామ్ జేపు ఆయుధాలు బాగా లేనివారు, వారి అనుచరులైన వేలకొలదీ ప్రజలూ సైగాన్‌ను ముట్టడించి, అక్కడి 20 వేలమంది ఫ్రెంచివారిని చుట్టముట్టినందున జపానులో అక్కడ్లేకో ఈ ప్రతినిధులు నిర్బంధిస్తారు.

ఇది ఇట్లాఉండగా, రాయబారాల నిమిత్తం ఏర్పడిన ఈ విరామసమయంలో పరస్పరాలతోటే, అనవసు బలాలతోటే బ్రిటిషువారు ఫ్రెంచివారికి చుట్టుపక్కలవచ్చి చేరాయి త్వరలోనే, ఒక్కసారిగా లోనే 20 వేలమందిపై చిలుకు బ్రిటిషు భారతసేనలుంటాయి. వాళ్లు శత్రువులనూ, కవచశకటాలనూ కూడా తీసుకువస్తున్నారు.

అసలు, మంగళవారంనాడు విరామానికి అంగీకరించడాన్నిబట్టి చూస్తే నే అన్నామ్ దేశీయులకు నగరాన్ని పట్టుకునే ఆశలు సడలిపోయినట్లు అనిపిస్తోందని కంటున్నారు.

మౌలానా ఆజాద్ ఆరోగ్యము

డాక్టర్ల సలహాలు

బొంబాయి, అక్టోబరు 7: మౌలానా ఆజాద్ చాలా అనారోగ్యముగా ఉన్నాడు. డాక్టర్లు మూడురోజులు విశ్రాంతి తీసుకోవలసిందని చెప్పినారు. జ్వరము వదిలిపోయినప్పటికిన్నీ ఆయన చాలా నుస్సబలముగా ఉన్నాడు. ఎక్సురేపరీక్ష అంతా అయిపోయింది. కార్డియోగ్రాము ఏ విపరీత లక్షణాలనీ చూపించలేదు. హృదయమునకు శ్వాసకోశములు బాగా ఉన్నవని తెలిసింది. పంటిలోని ఎక్కువయింది. అందువల్ల ఆరంటిని పీకివేయమని డాక్టర్లు సలహాయిచ్చినారు.

జపాన్ క్రొత్త మంత్రివర్గం

యుద్ధ, నౌకా, విదేశాంగశాఖలకు పాత మంత్రులు

టోకియో, అక్టోబరు 7 జపాన్ కొత్త ప్రధాని బారన్ కిజూరోషిదేహరా, ఇవి వరకటి మంత్రివర్గంలో నౌకా మంత్రిగా ఉన్న మిట్సుమాసా యోనాయ్, యుద్ధ మంత్రిగాఉన్న షిగేరూ యనాడా, విదేశాంగమంత్రిగాఉన్న షిగేనోరి షిగెమిత్సు తమ మంత్రివర్గంలోనూ ఆ యా పదవులలోఅట్టే పెట్టుకుంటానని అధికారరీత్యా తెలిసింది.

యుద్ధ, నౌకామంత్రుల కర్తవ్యం సైనికులను దండునుంచి విడిచిపెయడమేనని, అదిజరిగిన తర్వాత మంత్రిపదవులు రద్దు చేయబడుతాయని కూడా తెలుస్తోంది.

మిగతా మంత్రులపేర్లు త్వరలోనే ప్రకటింపబడతాయి. ప్రధానిచేసిన నియామకాలను ముందు చక్రవర్తి అంగీకరించవలసి వుంది.

షిడేహరా ఈ ఉదయం మంత్రివర్గ ప్రధాన కార్యాలయానికివచ్చి, ఒక్కసంటనే పాతప్రధాని హిగాషికూనిని కలుసుకునేందుకు వెళ్లిపోయాడు ఆయనతో 2 గంటలసేపు సంప్రతించి స్వగృహానికి వెళ్లాడు.

ఇదిట్లా ఉండగా, లోగడ దేశీయాంగశాఖ ఉపమంత్రిగా పనిచేసిన ఉయామ్సు కోషుగిబూమి తిరిగి ఉద్యోగం స్వీకరించవలసిందని పిలిచారు. షుగిబూ మోషిదాను కలుసుకొన్నాడు. షుగిబూ దేశీయాంగ మంత్రిగా గానీ, ప్రధాన కార్యదర్శిగా గానీ నియమింపబడవచ్చునని ఒక వర్గము భావించు అన్నాడు.

భయంకరాచారిపై నిషేధాజ్ఞ

మదరాసు అక్టోబరు 8 శ్రీ ప్రతివాది భయంకర వెంకటాచారిగారిపై (భయంకరాచారి) గల డిటెన్షను ఉత్తరువును ప్రభుత్వంవారు తొలగించి కానివారు నిర్బంధమునుండి తప్పించుకొన్న నేరానికి శిక్షార్హులు. ప్రస్తుతం వీరుఅనుపడుటలేదు.

శ్రీ జీవనందంగారు (తిరువాంకూరు) చెన్నరాష్ట్రంలోనికి రాకూడదను నిషేధాజ్ఞను ప్రభుత్వంవారు తొలగించిరి.

అమెరికా వైఖరి

(1 వ పేజీ తరువాయి)

లగాపున్న దేశాల ఆయుధ నిర్మాణాధికారాన్ని పరిమితంచేయడం నాన్గోవిషయం. శత్రుదాడ్య ఆయుధనిర్మాణం రహ



కడుపునొప్పికి గురిగాకుము

కడుపునొప్పిచే బాధపడుచున్న యెడల, అధిక పులుపుచే ఆ బాధ మిక్కుటమగు వరకు ఆలసింపక తక్షణమే నివారించుము. వైట్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరును సేవించుడు

ఈ పొడి కడుపునొప్పిని పోగొట్టి, అన్నాశయమందలి పులుపును, పుండును రూపుమాపును. ఇది నాలుగు విధములుగా పని చేయును. (1) ఎక్కువగా నున్న పులుపును హరించును (2) గాలిని, పిత్తమును పోగొట్టును. (3) మంటపెట్టెడి కడుపులోని పలిభాగమును ఉపశమింపచేసి, పూర్తిగా నయముచేయును. (4) తీర్థశక్తిని త్రుంచు విష బీజములను నిర్మూలించును. ఈ వైట్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర్ వైద్యశాస్త్ర నిపుణులచే ఆమోదించబడి పేరొందినది.

సీసాలలోను మరియు ప్రత్యేకముగా చుట్టియుంచబడిన మోతాదు పొట్లములు గల అట్టపెట్టెలలోను దొరకును.

హెచ్చరిక!

చౌకరకపు మందులను కొనకుము. ప్రతి ప్యాకెట్ మీద నుండు లేబుల్ మా ట్రేడ్ మార్కు యున్నూ, 'అలెక్సాండర్ వైట్లీన్' సంతకమును గమనించుము.

ఆర్.సి
R.C
యిండియా

CATARACT

Try Degon's "EYE-CURE" (Regd.) a guaranteed specific for CATARACT and all other eye-troubles. No risk. Thousands cured without operation. Safe, sure, worlds wide reputed and tested. Success guaranteed Particulars free, Price Re. 3/- postage A. 12
KAMALA WORKS (AP),
Panchpota, BENGAL.

కార్బోలా
చాల సంరక్షణి

కుష్ఠు బొల్లి

వగైరా పేహావర్ణాలు. సెగ, వపాయి వ్యాధులు, గ్యారంటీ చికిత్స: క్యాబిలాసు దిచితము. బి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డిఅండ్ కో, (రిజిష్టర్డు) గొల్లపాలెం, తూర్పుగోదావరి జిల్లా.

మదరాసు - ఒరిస్సా సరిహద్దు

సర్. బి. ఎన్. రావుగారి విచారణ

మాచేరుకి తూర్పున 10 మైళ్లవరకు మాదేఒరిస్సాప్రభుత్వం

మదరాసు, అక్టోబరు 7: మాచర్ల ప్రాజెక్టు సందర్భమున ఒరిస్సా మదరాసు ప్రభుత్వముల మధ్య వివాదంగూర్చి విచారణ సర్ బి. ఎన్. రావుగారు తిరిగి నిన్న ప్రారంభించిరి. మదరాసు ప్రభుత్వం తరిపున అడ్వకేటు జనరలు రాజయ్యగారు, తాము యీ వివాదం విషయంలో చావాదారు సహోదా నంగీకరింపమనియు, రెండు రాష్ట్రాలమధ్య సరిహద్దు నిర్ణయించవలసిన పూచీ గవర్నరు జనరలుగా రిది కనుక, తమవద్దనున్న సమాచారమంతా వారికి తెలిపితిమిగాని, న్యాయశాస్త్రపరిత్యాక్రాంతహక్కులనేవి కోరుటలేదనియు, యిపుడు ఒరిస్సాప్రభుత్వంవారు మూడు రోజులక్రిందట పంపిన స్టేటుమెంటులో నడిచి మదరాసు వైపున కొంత ప్రాంతం తరుదేయని కోరుచున్నందున ఎకరిమాట సరియైనదో గవర్నరు జనరలుగారు నిర్ణయించవలసియుండుననియు చెప్పిరి.

సర్ బి. ఎన్. రావు:—మీరు ప్రత్యేకంగా ఒకచోట సరిహద్దుగీటున్నదని, అంతవరకున్న ప్రాంతంమీది (మదరాసు) అని వాదిస్తున్నారని ఎంచితిని.

రాజయ్యర:—ఎట్టి విచారణ లేకనిర్ణయింపబడిన ఒక సరిహద్దు గీతనుగూర్చి సందేహం వచ్చినదికనుక, మీ నిర్ణయం కోరితిమి.

సర్ రావుగారు:—ఒరిస్సావారుయింతవరకును నదీగర్భమే సరిహద్దుగానెంచి, యివతల ఒడ్డు మదరాసుది, అవతల ఒడ్డు ఒరిస్సాది అని చెప్పియుండిరి. నాకు వచ్చినకాగితాలన్నింటిలో అట్లే సూచింపబడెను. ఇపుడేల యింకోలాగున చెప్పుచున్నారు. ప్రత్యేకంగా ఏప్రాంతం మీదని కోరుచున్నారు?

లింగరాజుపాణిగ్రాహిగారు, ఒరిస్సా అడ్వకేటు జనరలు బదులుచెప్పుచు 1945 జనవరివరకు తామట్లే అనుకొంటిమనియు, యిటీవల తమ ప్రత్యేకోద్యోగి విచారణచేసి పంపిన నివేదికనుబట్టి, నదికి తూర్పున (అనగా మాడుగోల్ ఎస్టేటులో) 8 నుండి 10 మైళ్లవరకు, జలపాతానికి ఉత్తరమున కొంత దక్షిణమున కొంతవరకు సూచన నది పూర్తిగాను, ఒరిస్సారాష్ట్రంలోనిదేయని యిపుడు తాము రుజువు చేయదలచితిమనియు చెప్పిరి. ఆవిషయం గూడ యీవిచారణలో చేర్చుకొనగోరిరి.

సర్ రావు:-మీరు 3 రోజుల క్రింద పంపిన వ్రాతప్రతిలోగూడ 10 మైళ్లని ఖచ్చితంగాలేదు. ఆవిషయం వ్రాతమూలకంగా యివ్వగోరెదను. తరువాత మళ్లా క్రొత్తకోర్కెలు సూచింపవద్దు.

డొడుపుట్టు అనే గ్రామంవరకే నది మాడుగోలు-జయపురం ఎస్టేటుల సరిహద్దుగానుంది గాని, తరువాత నదిపూర్తిగా తమ ఒరిస్సాలోనే వుందని లి. పాణిగ్రాహిగారనిరి.

అంత సర్ రావుగారు, మదరాసువారి వాదము ముంగుగ ప్రారంభించి తమ హక్కులను రుజువుచేసుకొన్నచో, ఒరిస్సావారి వాదము క్రొత్తగా నేడు కోరుచున్న ప్రాంతాలగూర్చిగూడ విన్నపిదప, మదరాసువారు బదులుచెప్పుట కవకాశమిత్తురనిరి.

మదరాసువాదము

రాజయ్యరుగారంతే, తమ వాదమును ప్రారంభించి, ఇంతవరకు తయారయిన మ్యాపులన్నిగూడ "టొపోగ్రాఫికలుమ్యాపు, లని తెలిపిరి. అనగా భూమి ప్రకృతిని తెలిపే భూగోళశాస్త్రానికి సంబంధించినవే గాని, రాజకీయ చరిత్రక దృష్టితో తయారయినవికావు. 21 వ నెంబరు మ్యాపు కాపీలు వివిధప్రాంతాలు వేరువేరు రీతులుగా తీసిన ప్రతులుగలవు. టొపోగ్రాఫికలు మ్యాపులు ఎస్టేటు సరిహద్దులు నిర్ణయించుటకు ఉద్దేశింపబడలేదని సర్వేయరు జనరలుగారే నిరూపించిరి. (అని గ్రంథం నుండి చదివిరి) మదరాసు ప్రభుత్వంగాని, కేంద్రప్రభుత్వంగాని సరిహద్దుల నిర్ణయానికి పీటి నుపయోగించలేదు. పార్లమెంటు ముందుగూడ పీటి నుంచలేదు. 1903 వరకు యీ జమీందారుల సర్వేగూర్చి తలపెట్టలేదని రికార్డులు తెల్పుచున్నవి. కురుప్పాం ఎస్టేటుగూర్చి అట్లే వివాదమువచ్చినపుడు, తిరిగి సర్వే చేయించిరి.

సర్. రావు:-అట్లా యీ జమీందారుల ఉపయోగమున ఎందుకు చేయలేదు?

రాజ—అదే యిపుడు కోరుచున్నాము. ఒరిస్సా ఆర్డరు వచ్చినపుడుగూడ సరిహద్దు ఊహించి నిర్ణయించుకొనిరి. నదే సరిహద్దుగా ఎంచుకుందాం అనుకున్నారు గాని యిదమిత్థమని సర్వే చేయలేదు.

సర్ రావు:-కనుక మీ వాదం రుజువు చేసే మ్యాపు ఒక్కటీ లేదన్నమాట?

రాజ:-ఒక్కరోజ్లి మ్యాపుతప్ప.(సర్ రావు-అది 1 అం=50 మైళ్లు కనుక సరిహద్దుల కుపయోగపడదని సర్వేయరు జ. తెలిపెను.)

1935 లో హిలుమాదుగోలు పూర్తిగా మదరాసు రాష్ట్రంలోనుండని ఒరిస్సా రాష్ట్రం ఏర్పాటుచేసినపుడను కున్నారు. 3000 అడుగుల ఎత్తునఉన్న పీఠభూమి ఏటవాలుగా పడమరకుండి, ఆనాట కొండలవరుస సరిహద్దుగనుండని, నది మల్కనగిరిలోనికి పడుచున్నదని విశాఖపట్నం గజటీరులోగలదు. మరుసీన్న మాన్యవలులోగూడ హిలుమాదుగోలు జయపురంకి ఉత్తరంగాసూచించి ప్రాంతాల విభజన వివరంగా తెలుపబడెను.

మా వాదమును రుజువు చేయుటకు ముఖ్యంగా జమీందారీల రెవెన్యూ డాక్యుమెంటులే. జయపురం గ్రామాలే సరిహద్దులను నిర్ణయించునుగాని నదికాదు. మాడుగోలు సంస్థానం 2½ లక్షలకు తనకాపెట్టినపుడు, దివానుగారుగూడ పత్రంలో గంతకం పెట్టినపుడు మాడుగోలు సరిహద్దులు సరిగా నిరూపించకుండురా? వారు నిరూపించిన సరిహద్దులలో నదియే సరిహద్దయితే ఆమాట వ్రాయరా, వారు నది పేరే పేర్కొనలేదు. జయపురం జమీందారీ గ్రామాలే మాడుగోలు సరిహద్దుగ పేర్కొనబడినవి.

సర్ రావుగారు: ఆడాక్యుమెంటులు ఏభాషలో నున్నవి.

తెలుగులో నున్నవనిచెప్పి శ్రీ డి. శ్రీ. శాస్త్రిగారు వాటిలో కొన్నిభాగాలు చదివిరి.

"మా మాడుగుల జమీందారీ తాలూకు కొండస్థలం నందపురం తాలూకాకు చెందినది. పశ్చిమమున గోలకండ తాలూకా, ఉత్తరంకు జయపురం జమీందారీ గ్రామాలు....."అని ఆ పత్రమునందు గలదు.

సర్ రావు: అట్లయిన గ్రామాలవరకు ఉన్న అడవులుకూడ మాడుగోలు జమీందారీ వేనా.

రాజయ్యరు: జయపురం గ్రామాలతో బాటు అడవులు కలిసియున్నట్లు ఎచటను సూచింపబడలేదు.

సర్ రావు: జయపురం మహారాజాగారు సరిహద్దుగూర్చి ఏమన్నారు.

రాజ: వారిలేఖలో "సరిహద్దు సూచించుటకు తగిన రికార్డులు లేవు" అని వ్రాసిరి. దానికాధారంగా ఒక స్కెచిమ్యాపు గూడ మాడుగోలు ఎస్టేటు మేనేజరు పంపించినది. మా స్పెషలు ఆఫీసరు రిపోర్టులో తెలుపబడెను. దుదూమా జలపాతమునకు కుడివైపున అన్ క్లెజర్డ్ అనని మాడుగోలు ఎస్టేటులోనిదే.

నది ఎవరిదనునో వారేనదిపై పడవలు నడుపుకొనే హక్కు గల్గియుందురు. అది యింకొకరికి వారు యివ్వవచ్చును. ఆ హక్కు మాడుగోలు సంస్థానమువారికి గలదు. కనుక నదియంతా వారిదేయగును. అని రాజయ్యరుగారు తెలిపిరి. నర్సరాజుగారు, డి. సోమసుందరంగారు, డి. శ్రీరామశాస్త్రిగారు, మ్యాపులు పరిహరించి, వారికి సహాయకారిగా నుండిరి.

నిన్న సాయంకాలం 5 గం. మదరాసు వాదము ముగిసెను. తిరిగి మంగళవారం 12 గం. విచారణ జరుగును.

శ్రీ తెన్నెటి విశ్వనాథంగారు, శ్రీ రెడ్డిపంతులుగారు, విచారణ సమయమున పూర్తిగ హాజరయియుండిరి. మదరాసు స్పెషలు ఆఫీసరు, కె. నరశింహారావుగారు, ఒరిస్సా స్పెషలు ఆఫీసరు మహాపాత్రోగారును హాజరయిరి.

కాంగ్రెసే స్వరాజ్యం

మదరాసు, అక్టోబరు 8: చాళయి గాంధివనంలో జరిగిన గాంధి జయంతి ఉత్సవముల సందర్భమున నిన్న సాయంకాలం టి. టి. కృష్ణమాచారిగారు, గాంధిగారి మాహాత్మ్యమును గూర్చి తెలిపి, కాంగ్రెసునకు ఓటుయిచ్చిన వారంతా వెంటనే స్వరాజ్యానికి ఓటు యిచ్చినట్లే ఎంచవచ్చుననిరి. గత నాలుగేండ్లే బాధలు తొలగాలంటే రాష్ట్రాలలోను కేంద్రంలోను కాంగ్రెసు మంత్రులంటే గాని, తొలగనరని.

ఎ. ఆర్. వి. ఆచారిగారు డి. కన్నప్పరుగారు పన్యాసించిన పిమ్మట, కుమారి హేమలతగారు భరతనాట్యంప్రదర్శించెను

గాంధిజయంతి

6 వేదీ సాయంత్రం కన్యకాపరమేశ్వరీ ధర్మశాలలో శ్రీ గాంధిజయంతి ఉత్సవసందర్భములలో మద్యపాన నిషేధముగూర్చి సభ శ్రీ సామి వెంకటాచలం శ్రేష్ఠిగారి అధ్యక్షతను జరిగి, కొన్ని పనులుండుటవల్ల అధ్యక్షులు సభ విడువగనే వేంకటకృష్ణయ్యగారి అధ్యక్షతను కొనసాగెను. శ్రీ ఏ. యల్. సాంబయ్యగారు ముద్యపానపు నిషేధమునుగూర్చి యుపన్యసించిన పిమ్మట జూలపెట్టి నారాయణమూర్తి గుప్తగారున్నూ, గో. కె. వి. స్వామిగారున్నూ ఉపన్యసించిరి.

భారతీయ సంస్కృతి పరమోత్కృష్టత

సర్ రాధాకృష్ణన్ ప్రసంగం

నెన్నపురి, అక్టోబరు 8: సహనము సామరస్యాలకు భారతీయులు పురాణకాలనుండి చేసుకొని తమ నుత పరమోత్కృష్టతను జగత్తుకు చాటారని సర్. రాధాకృష్ణన్ గారు నిన్నసాయంత్రం మైలాపూరు రామకృష్ణ మిషన్ విద్యార్థి వసతిగృహ వసంతోత్సవాలను ప్రారంభిస్తూ చెప్పారు

సర్ రాధాకృష్ణన్ గారు సంస్కృతి విశ్వతను గూర్చి ఈ విధంగా చెప్పారు: ఎన్ని ఆపూతాలు వచ్చినా భారతీయ సంస్కృతిని భారతదేశం నిలుపుకొంటగలిగింది. మన శిల్పశాస్త్రంగానీండి, దార్శనిక శాస్త్రంగానీండి, ధర్మశాస్త్రంగానీండి. మనస్సుకూ దేహానికి అతీతమైన ఉత్తమ పదార్థమేదో ఉన్నదని చెబుతున్నాయి. దీన్ని తెలుసుకోగలిగినపుడు మనం చేసే నిత్యనైమిత్తిక కర్మల్లో ఊరికే మంత్రపఠనమే గాకుండా, మానవుని వర్తనంలోనే ఒక పరిణామాన్ని గలిగిస్తుంది. జగత్పరిణామం మనుష్య జన్మతో ఆగలేదు. పశుజన్మనుంచి మానవజన్మకు వచ్చాను. మనం ఇంకా ముందుకు పోవాలి. వైశ్వదీయ ఉపనిషత్ భాష్యంలో చెప్పాలంటే విజ్ఞానంనుంచి ఆనందానికి మళలీ చెయ్యవలసి ఉంది. అందువల్ల ఈ విశేషాలను, కలతలనుదాటి ఉత్తమపథానికి పోవటానికి నుత ప్రయోజనం నిర్దేశించబడింది.

ఆది నుంచీ గూడా హేతువా దాన్ని బాగా గ్రహించాలని భారతీయులు దానికి ప్రాముఖ్యాన్ని ఎక్కువగా ఇచ్చారు. మతం హేతువును మించి పోవచ్చు. కాని మత మెన్నడూ హేతువును కాదనలేదు. గురువులకు గురువైన శ్రీ కృష్ణుడు శిష్యునికి ప్రబోధం చేస్తూ 'యథా ఇచ్ఛసి తథాకురు' అని ప్రవచించాడు. ఇల్లాంటి మన మతం గుడ్డిగా నమ్మమని అన్నదని ఎవ్వరూ అనలేరు. మన మతం బోధించింది. వివాదంకాదు. సమన్వయం. విరోధంకాదు. సమరసం 'ఏకం సత్ — విప్రాబహుధావదన్తి' అని ఋగ్వేదవాక్యము. సత్యమనేది ఒక్కటే, అయితే ఎవరికి తోచిన మార్గాన్ని వారు అవలంబించారు. అందువల్ల ఎవ్వరూ గూడా తనే మత విజ్ఞాన ఖనీ అనీ, సుత్తకు కొన్నానని, మిగతావారంతా విరోధులనీ పరిగణించుకోరాదు. ఉపనిషత్తులు, గీత, ఆచార్యుల బోధలూ ఈ సత్యాన్నే వివరిస్తున్నాయి.

'జగన్మిథ్య'అని ఈలోకాన్ని హిందూ మతం త్రోసిపారవేయ్యలేదు. ఇందులో ఉండి సాధించి ఉత్తమ పథాలకు పోవటానికి ఇది పునాది అన్నారు. సంసారమనే సాగరంలోఉండి, మోక్షమనే అమృతాన్ని మథించమని శంకరులవారు చెప్పారు. ప్రస్తుతం ఈ లోకమంతా విజ్ఞానశాస్త్రంలోనే మునిగి, తేలడంవల్ల పిచ్చి ఆగ్రహావేశాల్లోపడి కొట్టుమిట్లాడుతోంది. ఆధ్యాత్మిక తత్వమేదో, దార్శనిక విజ్ఞానమేదో గుర్తించలేకుండాఉంది. మానవుని అభిప్రాయాలు వేరైనా ఆత్మ ఒక్కటేననే పరమ సత్యాన్ని గ్రహించలేకుండాఉంది. ఆ మానవాత్మ పరిశుద్ధతని నశింపచేయానికే రాజకీయసంస్థలు వ్యవస్థలు సంకల్పించబడినయి. కాని వాటి పరమధర్మాన్నవి ఇప్పుడు విస్మరించినయి. 'సంహతిఏవ సాధుః' అని ఆశోకుని శిలాశాసనం చెబుతోంది. 'సమన్వయమా సామరస్యము, ఇదే సాధింపతగినది.' ఆత్మప్రాధాన్యము, సహనవర్తనమే భారతీ సంస్కృతికి ప్రధానమైన మూలసిద్ధాంతాలు. తప్పుదారిని పడికొట్టుకొంటూ ఉన్న ప్రపంచానికి తరణోపాయాలు."

దినపత్రిక

"ప్రజాశక్తి" కమ్యూనిస్టుపార్టీ తెలుగు వారపత్రికను దినపత్రికగ మార్చుటకు అనుమతించవలసిందిగ కోరుచు కం. సత్యనారాయణ (జూనియరు) దర్శనంచయ్య, సుభద్రమ్మ, వి. వంకటరామశాస్త్రి మున్నగువారలు 6 వ తేదీన మదరాసు అడ్వయిజరు సర్ ఎస్. వి. రామమూర్తి గారికవద్దకు రాయబారం పంపిరి.

అరకువాలీ స్కీము

జయపురం చేరువ అరకువాలీ స్కీము అమలు జరుపుటకు క్రొత్తగ నొక సబ్ డివిజను ఏర్పాటుచేసి కె. నాగభూషణరావు, పార్వతీపురం అసిస్టెంటు ఇంజనీరుని ప్రత్యేకోద్యోగిగ నియమించిరి, ఇదట మంచిరకం బంగాళాదుంపలు కూరగాయలు పండింతురు.

కడపజిల్లా అదనపు పోలీసు

కడపజిల్లాలో పుసలిరెడ్డిపాలెంనందున్న అదనపు పోలీసుదళమును నవంబరు 1 నుండి యింకో ఏడాదియుంచుటకు ప్రభుత్వంవారు ఉత్తరవు చేసిరి.

మదరాసు రాష్ట్రంనుండి మిరపకాయలు, మిరప్పొడి, వల్లిగడ్డి, చింతపండు, ఉల్లిగడ్డలు, వస్త్రములు సిలుకవస్త్రములు కమిషనరు అనుమతిలేనిది యితర రాష్ట్రాలకు ఎగుమతి చేయరాదని ప్రభుత్వంవారు ఉత్తరవు చేసిరి.

8 కోట్లు ఖర్చుపడ్డ అవడి సైనిక కేంద్రం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

పెట్టుబడిక్రింద ఇంతవరకూ యీ 8 కోట్లుఖర్చుఅయినదనీ, సైకాల్యంలో మద్రాసును మించినదనీ, 30 చా॥ మైళ్లే సైకాల్యం గలదనీ, దాదాపు 50 వేలమందికి ఏర్పాట్లుగా అన్నవస్త్రాలు కల్పించినదనీ, మద్రాసు ప్రక్కనేఉన్న ఆవడి సైనిక కేంద్రాన్ని సోదర పత్రికాప్రతినిధి బృందంతో మొన్న చూసివచ్చాను. పట్టాభిరాం, ఆవడి గ్రామాలమధ్య ఉన్న స్థలం దీనికి సెలవు. చిన్నమేకు స్క్రూమొదలుకొని పెద్దటాంకు, ఫిరంగీ, సైమానికయంత్రాలదాకానూ, ఉప్పుకల్లు మొదలు, సైన్ సీసాలవరకూ ఆహారవిలాస సౌకర్యాలవరకూ అడిగిందే తడవుగా, ఎడతెరపి లేకుండా ఏర్పి, కూర్చి ఆగ్నేయ ఆసియా కమాండుకు అందజెయ్యడమే ఈ సైనిక కేంద్రస్థాపనోద్దేశ్యము.

మేము, పబ్లిక్ రిలేషన్సు ఆఫీసర్లు కర్నెల్ విశ్వనాథ్, లెఫ్టినెంట్ కర్నలు మారిన్ జోన్సు గారల తో ఆవడిచేరేసరికి మద్రాసు ఏరియా కమాండరు జనరల్ పేజ్, సబ్ ఏరియా కమాండరు బ్రిగేడియర్ గ్రీవ్సుగారలు కలుసుకున్నారు. బ్రిగేడియర్ గ్రీవ్సు తనకార్యాలయంలో ఆవడి కేంద్రానికి 1943 మేలో పునాది రాయిపడ్డనాటినుంచీ నేటివరకూ చరిత్రను వివరించారు. రెండేళ్లక్రితం ఒక్క పెద్దుఉన్న ఆవడిఈనాడు అనేక వందలపేడ్లతో, అర్థలక్షవర్కర్లతో ప్రత్యక్షమైంది. ప్రతిపెద్దుకూ ఒక ప్రక్కన రైలుదారీ, మరోప్రక్క రహదారీ. ఎనుమతులు ఒక వైపునుంచీ, దిగుమతులు ఇంకోవైపునుంచీ. విమానాలకు రెక్కలు, స్క్రూలూ కావలసినా, కార్లకు టైర్లుకావలసినా, పెట్రోలుకావలసినా, టాంకులకు ఫిరంగులు కావలసినా అన్నీ యిక్కడ ఆధునిక యంత్రసామగ్రిలో సహా దొరికేట్లు ఏర్పాట్లు జరిగినయి. కావలసినన్ని ఆపారమైన పెట్రోలు నెర్వులూ, మందులగిడ్డంగులూ చెబ్బతినివచ్చిన సైనికులకు ఆధునిక చికిత్సా పరికరాలు యావత్తూ ఉన్న రెండు పెద్ద ఆసుపత్రులూ, 600 మందికి సినిమాహాలూ, 200 మంది దంపతులకు డ్యాన్సింగుహాలూ, 24గంటలూ పనిచేసే టెలిఫోన్లూ, కేళీ విలాసాలకు చిన్నచిన్న సరస్సులూ, పార్కులూ, విశ్రాంతిమందిరాలూ, ఆధునిక యంత్రాగారాలు, చక్కని ప్లాను ప్రకారం నిర్మించి, ఒక పారిశ్రామిక నగరంగా తయారైంది. యుద్ధానంతర కార్యక్రమంలో ఇప్పటి కొన్ని వర్కుషాపులు స్థిరం చెయ్యవచ్చు. ప్రస్తుతం ఇక్కడ 17,000 మోటారుకార్లు ఉన్నాయన్న ఒక్క సంగతి ఉదాహరణకు చెబితే మిగతా సప్లయిలు ఇంకా ఎన్ని ఉన్నాయో ఊహించుకోవచ్చు.

యుద్ధంనుంచి తిరిగివచ్చిన సైనికులకు, ఇటుకలతో గోడలు కట్టడం, వడ్రంగం చెయ్యడం నేర్పే చోటుముందుచూశాం. తర్వాత ఆర్డినెన్సు డిపోకు వెళ్లగా ఆ ప్రాంతే అధికారి కర్నల్ బ్రౌన్ అక్కడ 10 వేలమంది పనిచేస్తున్నారనీ, పదిటన్నులు తూగే 7.2 అంగుల ఫిరంగి మొదలు కొద్ది ఔన్సులు తూగే పిస్తోలు వరకున్నూ, 30 కిలోవాట్ జనరేటరు మొదలు, టార్చిబాటరీ వరకున్నూ తయారు చేస్తున్నామనీ, మందుగుండు కేంద్రాలు ఇక్కడ గాక వేరే చోట ఉన్నాయనీ, అన్నీ విపులంగా చూపించి, బోధించారు. తర్వాత సైనికాధికారులతో విందు అయినమీదట మధ్యాహ్నం, విమానాల పరికరాలు, నౌకల హంసులూ, బ్రిడ్జీల భాగాలూ కార్లవర్కుషాపులూ, ఆసుపత్రులూ, విశ్రాంతి మందిరాలూ చూశాము. ఒక్కచో లారీలు, టాంకులు సాగరమా అనిపించింది. ఈ కేంద్రపు భవిష్యత్తు మాట ఏమనగా చెప్పలేమని అధికారులన్నారు. కాని, అక్కడ ఆరువుకవులు క్రింద, ఇతరవిధాలావచ్చిన సరుకులు ఎనుమతి చెయ్యడానికే కొన్ని మాసాలు పడుతుందన్నారు.

పర్యటనాంతంలో అల్పబిందు అయిన మీదటమేజర్ జనరల్ పేజ్ గారు యుద్ధం ముగిసిశాంతి నెలకొన్నందుకు సంతోషించి, మద్రాసు పత్రికలవారు సెన్సార్ నిబంధనల విషయంలో స్నేహాన్ని చూపించి సంతుష్టి ప్రశంసించి ఇకముందు గూడా అల్లాంటి స్నేహాన్ని కాంక్షిస్తున్నామనీ, ఇక సెన్సార్ నిబంధనలుపోయినందుకు పత్రికలవారితోపాటు తాము సంతోషిస్తున్నామన్నారు. మిలిటరీ లారీ ప్రమాదాలు అనేకంగా తటస్థించినందుకు వగచి, అవి అని వాగ్యమనీ, ఇప్పుడు తగ్గినవనీ. ఇకముందు బాగా తగ్గేట్టు చూస్తామనీ చెప్పారు. లారీలు ఊరికే తిరిగినట్లు కనిపించినా ఒకసారి పరుకుతో బయల్దేరి రెండో సారి మాత్రం ఊరికే తోడుంపల్ల అట్లా కనిపించేవన్నారు.

ఏనుగఅంబారీ ఉత్సవం

గాంధీజయంతి ఉత్సవాల సందర్భంలో జిల్లాకలెక్టరుగారు 9 వ తేదీరాత్రి 8½ గంటలకు గాంధీపటంతో ఏనుగ అంబారీ ఉత్సవం ఆదప్పనాయక్ వీధినుంచి బయలుదేరుతుంది.



ఫోటో కెమెరా
రు. 5-12 మాత్రమే

ఏ యిబ్బంది లేకుండా నక్కని ఫోటోలను తీసుకొనేటట్లు యీ కెమెరా ఖచితమైన డిజైనులో తయారు చేయబడినది. దీన్ని వాడటం చాల సులభం. కొద్ది ఖరీదులో యిది నిజముగా ఆకర్షణీయమైన కెమెరా. మీకు నచ్చకపోతే ఖరీదు వాపసు చేయబడును.

బాక్సుకెమెరా, ఫిలిం, కార్డులు, కెమికల్సు, వాడే విధం అన్నితోటి రు. 5-12 ప్రత్యేకరకము రు. 7-4

ఫోల్డింగు రు. 15/- ప్యాకింగు పోస్టేజి రు. 1/- జాబులు ఇంగ్లీషులోగా వ్రాయవలెను.

Imperial Chamber of Science,
P. A. P. B. 61, LAHORE. A (2-29)

కంట్రోలు ధరలకు దొరకును.

వివిధ రంగులలో కోటు గుండీలు
గ్రోసు రు. 5/-

వివిధ రంగులలో బ్రెజర్సు గుండీలు
గ్రోసు రు. 4-4/-

కాకి షర్టు గుండీలు 16, 18, 20, సైజులు
గ్రోసు రు. 3/-

యుటిలిటీ కలర్ పెన్సిళ్లు (సెకండ్సు) 6 రంగులలో
గ్రోసు రు. 30/-

ఇండియన్ మాస్టర్ బేబి ఫాంట్ పెన్నులు
యింగ్లీషు పాళీలతో అమర్చబడినవి
డజన్ రు. 35/-

వేర్ హౌయిర్ స్లయిడులు
గ్రోసు రు. 30/-

అమెరికన్ బ్రిస్టల్ టెల్లా పోస్టు కార్డులు
5½" × 3½"—1000—రు. 8/- లు

స్టాకులు కొద్దిగానే వున్నవి. మీ ఆర్డర్లను వెంటనే రిజిస్టరు చేసికొనుడు

లిబ్రాయే జన్సీస్
పో. బా. 1203.
2, బందరువీధి, మదరాసు.

AAA 161

వారి కుయుక్తులను తెలుసుకొని
వారికి భంగము గలుగజేయుడు

వాదివద్దరరం పట్టియున్నది అయితే, దిమ్ములను మోసగించ ప్రయత్నిస్తున్నాడు. నిజమైనసంగతుడు తెలుసుకొంటే, అలియాబాదరపడుచున్నాడు మార్కెటు వద్దకుండు. జయించగలడు.

బ్లాక్‌మార్కెట్టులో
ఎక్కువ డబ్బివ్వనని చెప్పుడు
-అప్పుడు బ్లాక్‌మార్కెట్టే యుండదు

® (భారత ప్రభుత్వపు ఇన్ఫర్మేషన్ మరియు బ్రాడ్‌కాస్టింగ్ శాఖవారిచే ప్రకటింపబడినది)

నోటీసులు

అనంతపురం జిల్లా జడ్జి కోర్టు
O. P. 31/45.

అర్జీదారు: C. R. దస్తగిరప్ప.

తేబు పంపర రామముర్తిగారికి

మదనపల్లి పట్టణము ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనివారి రావలసిన రు960/- లను వసూలు చేసికొనుటకు పై అర్జీదారు లైన ఆయన 4 కొటేషన్లు కున్న, ఆయన భార్యకు సర్టిఫికేటు ఇచ్చుటకు, ఎవరికైనను ఆక్షేపణ యున్నయెడల, అట్టి ఆక్షేపణ ఖర్చునుగాని, ప్లీడరు ద్వారాగాని, 20-10-45 తేదిన ఉదయము 11 గంటలకు కోర్టువారికి తెలుపవచ్చును.

అనంతపురం 4-10-45 } T.N. రాజగోపాలరావు, అర్జీదార్ల వకీలు.

అనంతపురం జిల్లా కోర్టులో
O. P. 37/45.

ఇరికిపర్తి తాతయ్యలు నూరు గ్రామములో కాపురము వుండే, లేటు మునవాని నాగప్ప కుమార్లు పైనర్లు పెద్ద మునిరెడ్డి, చిన్న మునిరెడ్డి, నారాయణ రెడ్డిన్న పైనరు కుమార్తె రామసుబ్బమ్మ కీర్లు మీమయులు,

సరు మైనర్ల తల్లి, చెల్లెలు, పెని

మిత్తె యగు మైలే చిన్నబుచ్చన్న అను నలుగు, సదరు మైనర్లుకున్నా, వారి ఆస్థులు కున్నా గార్డియన్‌గా, తనను ఏర్పాటు చేయుటకై సదరు దావాలో చేసుకొనియుండి అర్జీ 25-10-45 తేదికి వాయిదా వుంటూ యున్నది. ఆక్షేపణలున్నవారు సదరు తేదిన కోర్టువారియెదుట హాజరై తెలుపుకోవచ్చును.

అనంతపురం 5-10-45 } ఇరికేటి సుబ్బరామరావు అర్జీదారు వకీలు.

అజీర్ణము పొత్తికడుపులో బాధ కలిగించుచున్నదా?

మీరు పరుగెత్తునట్లు చేయుశక్తికి తోడ్పడుటకు విస్మృతమయిన మీ "28"క తోడ్పడుడు.

మీ జీర్ణంలో సగం పొత్తికడుపులోనే కలుగును; అనగా 28 అడుగులు ప్రేగులలో కలుగును. అందువల్ల అజీర్ణబాధ కలిగినప్పుడు, కడుపులోను, పొత్తికడుపులోను సక్రమచికిత్సకై పాటుబడుడు. మీకు కావలసినది కార్టర్సు లిటిల్ లివర్ మాత్రలు. అవి విస్మృతమైన 28 అడుగుల ప్రేగులకు తోడ్పాటు నొసంగును.

భోజనమునకు ముందు, తరువాత, ఒక కార్టర్సు లిటిల్ లివర్ మాత్ర తీసికొనండి. వాటిని డైరెక్షన్సు ప్రకారం తీసికొనండి. అది మీ కడుపులోను, ప్రేగులలోను, 3 ప్రధానమైన జఠరరసములు సక్రమముగా ప్రవహించుటకు తోడ్పడును. అవి మీరు తినిన ఆహారము ప్రకృతి సిద్ధముగా జీర్ణమగునట్లు చేయును. ఆపాదశిరోపర్యంతము మీకు కలుగు హాయి దనము మిమ్ములను చూచి చాలమంది అనుభవించెదరు. అయితే మీరు అసలు కార్టర్సు లిటిల్ లివర్ మాత్రలు మీ కెమిస్టునుండి నమ్మకముగా తెచ్చుకొనుడు. IT. TL.

ప్రకటన

బస్-బ్రుక్కు, కారులు, జంతువులచే లాగబడు బండ్లకు, రీట్రెడింగ్ పనులకు పనికివచ్చే పాతరైయల ఫ్యాక్టరీ మద్రాసులో నంటనే అమ్మకమునకు సిద్ధముగా వున్నది. కావలసినవారు వివరములు తెలిసికొనవచ్చును.

LAKSHMI VULCANIZING WORKS,
Woods Road, Roypettah, MADRAS.

హెచ్చరిక

ముదునూరి కనకరాజుగారు, పెనుమంట్ర, తణుకు తాలూకా, హిందుస్థాన్ ఇండియల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ తరఫున ఏజంటునని చెప్పుకొంటూ కంపెనీలో భీమా చేయదలచినవారి వద్దనుంచి అడ్వాన్సులు వసూలు చేసి వాడుకుంటున్నట్లు తెలియవచ్చింది. వీరికి మా కంపెనీతో యెట్టి సంబంధము లేదనిన్నీ, వీరికి చెల్లించిన మొత్తములకు మా బాధ్యత యేమీ లేదనిన్నీ యిందుమూలముగా తెలియపర్చడమైనది.

బందరు 3-10-45 } బ. రామకృష్ణారావు, జనరలు మేనేజరు.



ధరల తగ్గింపు

యెక్సుపెల్లర్ విడిభాగాల ధరలు చాలతగ్గించబడినవి. అసలు చిప్పీరైయిండ్ యెక్సుపెల్లర్ భాగాలు బెజవాడలో అమ్మకమునకు సిద్ధముగా వున్నవి.

ప్రెస్సింగ్ వరం ధరలు.
3¾ — రు. 30 2½ — రు. 25
కోర్ — రు. 65

సోల్ ఏజంట్లు
కె. యల్. నరసింహారావు అండ్ సన్సు, బెజవాడ.

SONAL సోనాల్

గజ్జి, పక్కులు, యెగ్జిమ, మొటిమలు తదితర చర్మవ్యాధులకు బాగాపనిచేయును.

ఏజంట్లు
T. N. C. NAGALINGAM PILLAI & SONS,
CHEMISTS, MADURA.

BIO - SARASA బయోసరస | రక్తమును పుష్టిపరచు టానిక్.

శిశువుల చర్మాన్ని చల్లగాను, పగలకుండాను వుంచుతుంది.

బిడ్డలకు కూటికూర టాల్కంపౌడరు Cuticura Talcum Powder వాడండి—కోమలమైన చర్మానికి అదే మంచిది.

కూటికూర టాల్కం పౌడరు

CUTICURA TALCUM POWDER

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Tambu Chetty Street, G. T. Madras.

గాంధీజయంతి

రేలంగి

గాంధీమహాత్ముని పటమును అలంకరించి ఊరేగించారు. సాయంత్రం జరిగిన బహిరంగసభలో మహాత్ముని జీవిత విశేషములనుగురించి పలువురు ఉపన్యసించారు.

ధర్మపురి

గాంధీమహాత్ముని జయంతి ఉత్సవం చేసినమీదట సాయంత్రం రామస్వామి దేవాలయంలో దబ్బర వెంకటనాయుడు గారి అధ్యక్షతన బహిరంగసభ జరిగెను. పలువురు మహాత్మునిగురించి ఉపన్యసించారు.

కసనూరు

కసనూరులోని రాయలసీమ హిందీ విద్యాలయ విద్యార్థులూ, పురజనులును నగర సంకీర్తనంచేశారు. సమీపగ్రామమైన సింహాద్రిపురంలో మధ్యాహ్నము ఉత్సవంచేసి ఆలెకూడాకి రాఘవేంద్రరావుగారి అధ్యక్షతన జరిపిన సభలో చిట్టూరి లక్ష్మీనారాయణగారును మరికొందరును ఉపన్యసించారు. ఇక్కడి పోలీసువారు ఉపన్యాసకుల పేర్లుమాత్రం వ్రాసుకున్నారు.

యల్లనూరు

ఊరి వీధులన్నిటినుండా మంగళ వాద్యాలతో ఊరేగింపుసాగినది. అద్భుత గురప్ప శ్రేష్ఠిగారి ఆధిపత్యాన సభజరిగినది.

ధర్మవరం

మూలా ఖాదీ ప్రతిష్ఠాపన ఉత్పత్తి కేంద్రమందిరములో జయంత్యుత్సవం జరిగినది. మందిరమంతా భద్రదు అలంకారాలు తీర్చారు. గాంధీజీపటమును అలంకరించి గద్దెపై ఉంచారు. విద్వాన్ టి. రంగాచార్యులు, ఆర్ సుబ్బదాసు, పి. శ్రీనివాసులు, ఆ. వెంకటేశమయ్య గారలు మహాత్మునిగురించి ఉపన్యసించారు.

నారాయణవరం

పి. వెంచురామయ్యగారి అధ్యక్షతన గాంధీగారి జన్మోత్సవం వైభవంగా జరిగినది. 2000 మంది వీధులకు అన్నదానం చేయడమైనది. సాయంత్రం 77 జతల ఎడ్లు కట్టి రథంపై మహాత్ములవారి విగ్రహం ఊరేగించారు. ఊరంతా భజనలు, ఉత్సవము జరిగెను. కాళహస్తి కృష్ణదాసుగారు రాత్రికి మహాత్ముని చరిత్రను హరికథ చెప్పారు.

చౌడేపల్లె

ఉదయం మహాత్ముని పటము ఊరేగించిన తర్వాత కె. లక్ష్మయ్యగారు కాంగ్రెసు పతాక ప్రతిష్ఠచేశారు. మధ్యాహ్నం వేళకు వీధులకు అన్నదానం జరిగినది. సింగారించిన 77 జతల ఎడ్లుకట్టిన పుష్పమాలాలంకృతపు రథములో మహాత్ముని పటం ఉంచి నాగస్వర మేళతాళాలతో ఊరేగించారు. సాయంత్రం కె. సి. వెంకట్రాజుగారి అధ్యక్షతన సభ జరిగినది. బి. కృష్ణమూర్తిరావు, కె. యం. రామయ్య, టి. యస్. గోపాల్‌నాయుడు గారలు ఉపన్యసించారు.

గూడూరు

యువజన శాంతిదళమువారు 77 ఎడ్లజతలు కట్టిన బండిపై మహాత్ముని పటం పెట్టి మేళతాళాలతో ఊరేగించారు. సాయంత్రం గాంధీచౌకుదగ్గ జరిగిన బహిరంగసభలో ఏ. యల్. సాంబశివరావు గారును మరికొందరును ఉపన్యసించారు.

చింతపర్తి

మంగళవాద్యగీతాలతో గాంధీమహాత్ముని పటమును సాయంత్రం 6 మొదలు రాత్రి 10 వరకును వైభవంగా ఊరేగించి ఉత్సవం చేశారు. కొట్లకు పండుగ సెలవయిచ్చారు. ఊరంతా పచ్చని తోరణాలతోను కాంగ్రెసు బావుటాలతోను అలంకరించారు.

పల్లిపట్టు

గాంధీజయంత్యుత్సవం చక్కగా జరిగినది. అన్న, వస్త్రదానములు చేయడమైనది. బహిరంగసభలో రా. బా. రామకృష్ణరాజుగారును, సుబ్రహ్మణ్య రాజుగారును మహాత్ములవారిని గురించి ఉపన్యాసాలు చేశారు. రాత్రి వారి పటముతో గొప్ప ఊరేగింపుజరిపి జాతీయ మంగళగానంతో ఉత్సవం పూర్తిచేశారు.

నెల్లూరు

మహాత్ముని జయంతి సందర్భంలో అంగళ్లన్నిటికి పండగ సెలవయిచ్చి తోరణాలతో అలంకరించి గాంధీజీ పటానికి పూజలుచేసి వడపప్పు పానకం పంచారు. సాయంత్రం పూలరథంలో పటం ఉంచి పురమంతా ఊరేగించారు. రెండు ఫ్లాంనుల పొడవున ఉత్సవం సాగింది.

ముదివండ

గాంధీ జయంత్యుత్సవం సందర్భంలో గోరుగంతుల బ్రహ్మానందరావుగారి అధ్యక్షతన జరిగిన సభలో నరసింహదేవర సత్యనారాయణగారు ఉపన్యసించారు. బాదంపూడి వేంకటశాస్త్రిగారు జాతీయగానం చేశారు.

అనంతపురం

మహాత్ములవారి 77 వ జన్మదినోత్సవ సందర్భమున ప్రజల ఉత్సాహోద్వేగములు వెల్లివిరిసినవి. సాయంత్రం గాంధీజీ పటమును అలంకరించి రథముపైన ఊరంతా వెంబడి ఊరేగించారు. ఆ పైనపుష్పాలు రామాచార్యులవారి అధ్యక్షతన జరిగిన సభలో హట్టి శంకరరావు, జి. వెంకటరెడ్డిగారలు ఉపన్యసించారు.

బెజవాడ

గాంధీగారి జయంతి సందర్భమున అక్టోబరు 3 ఉదయం ప్రభాతఫేరీలును, ఆపైన బహిరంగ సభలును జరిగినవి.

తిమ్మనచర్ల

ఆర్యవైశ్య యువజనసంఘంవారు ఊరేగింపుచేశారు. గాంధీచౌకులో ఏ. రాయప్పగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. కొల్లా కనకవల్లి తాయారమ్మగారు ఉపన్యసించారు.

నాగిరెడ్డిపల్లె

కడపతాలూకా నాగిరెడ్డిపల్లె గ్రామంలో లక్కు నాగిరెడ్డిగారి అధ్యక్షతన పెద్ద సభజరిగింది. అంతకుముందు రామస్వామి దేవళంనుండి మేళతాళాలతో పెద్ద ఊరేగింపు కదలినది.

పాణ్యం

గాంధీగారి 77-వ పుట్టిన రోజు పండుగ పాణ్యంలో చక్కగా జరిగింది. ఊరేగింపు అనంతరం నై. పి. రెడ్డిగారి అధ్యక్షతన సభ జరిగింది.

ఆనందాశ్రమం

కడపజిల్లా మైదుకూరు దగ్గర ఆనందాశ్రమంలో అన్నదానము, పతాకోత్సవము జరిగినవి. వి. వీరబ్రహ్మము, భూపతి కృష్ణమూర్తిగారలు మహాత్ముని జీవిత సందేశం వివరించారు.

రంగశాయిపురం

చే గిట్టిరెడ్డి బాలిరెడ్డిగారి అధ్యక్షతన రంగశాయిపురం రైతులు గాంధీజయంత్యుత్సవం చేశారు. నై. బి. కొండారెడ్డి, బి. గంగ్రాయుడుగారలు ఉపన్యసించారు.

చిరాజుపల్లె

కడపజిల్లా చిరాజుపల్లెలో అక్టోబరు 2 న రైతులంతా పశులు మాని ఉత్సాహంతో ఇళ్లూ వాకిళ్ళు అలంకరించి గ్రామమంతా తోరణాలతో సింగారించి ఊరేగింపు చేశారు. పిల్లలందరూ కొత్త బట్టలు ధరించారు. నై. బి. కొండారెడ్డిగారు కాంగ్రెసు జండా ప్రతిష్ఠించారు. చేగిరెడ్డిబాలిరెడ్డిగారు ఉపన్యసించారు. 77 ఎడ్ల జతల బండిపై మహాత్ముని పటం ఊరేగించారు.

నగరి

చిత్తూరు జిల్లా నగరి యువజన సేవాసంఘమువారు గాంధీజయంతి సందర్భమున నెయ్యిమంది వీధులకు అన్నదానంచేశారు. మహాత్మునిపటం అలంకరించి తప్పట్లు చాళాలతోను బ్యాండుమేళాలతోను ఊరేగింపుచేశారు. పిమ్మట తట్టా రాఘవాచార్యులుగారి అధ్యక్షతను సభ జరిగినది. భారతప్రజలను అంధకూపమునుండి ఉద్ధరించిన జ్యోతి గాంధీగారని రాఘవాచారిగారు తెలిపి ప్రజలవిధి కర్తవ్యములను వివరించారు. కుమారస్వామి, జానకిఅమ్మ, మణి అయ్యరు; సైయద్ మహమ్మద్, రోసిరెడ్డిగారలున్ను ఉపన్యసించారు.

అనంతపురం మునిసిపలు సంఘం

1944 అక్టోబరులో రద్దయిన అనంతపురం మునిసిపలు సంఘం యింకో 6 నెలల వరకు పునరుద్ధరింపబడరాదని మదరాసు ప్రభుత్వంవారు ఉత్తరువుచేసిరి.

సంపాదకలేఖలు:

మణిహారం

1946 సం. స్కూలుఫైనలు పరీక్షకు మణిహారం ఉపవాసకంగా నిర్ణయింపబడింది. సెప్టెంబరు గడిచినా యింతవరకూ అది పుస్తకశాలలకు చేరలేదు. విద్యార్థులు కష్టముగూడ గ్రహింపతగినది.

కో. దుర్గా మల్లికార్జునరావు.

* * *

మద్రాసుజిల్లా ఆంధ్రకాంగ్రెస్ సంఘం

అయ్యా,

మద్రాసు ఆంధ్రజిల్లా కాంగ్రెసుసంఘ కార్యాలయము హైకోర్టు కదురుగ ఇంద్రభవనములో నున్నట్లు పత్రికలలో ప్రకటించియున్నారు. విచారింపగ అట్టి కార్యాలయము లేనట్లు అనుటి అధికారులు చెప్పియున్నారు. ప్రస్తుతము కాంగ్రెసు ప్రాథమికసభ్యులను చేర్పించుపని ప్రతి కాంగ్రెసువాదికి విధియైయున్నది. వెంటనే కార్యాలయము యెచటనున్నది యే యే సమయములలో తెరవబడునది ప్రకటనచేయుచు ప్రాథమిక సభ్యత్వ ఫారములున్ను మద్రాసు పౌరుల కందుబాటులో నుండునట్లు చేయవలయునని మనవిచేయుచున్నాను.

(సం.) తట్టా రాఘవాచారి.

మదరాసు రేడియో

అక్టోబరు 10 బుధవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 3-0 యం. వెంకటస్వామిరాజు మ॥ 1-0 రా॥ 8-0 యస్. వద్దాధికారుడు మ॥ 2-10; అలిరాజా (సారంగి) మ॥ 2-30 టి. వసంత, విమల సా॥ 5 30 విచ్చయ్యప్పపిళ్ల (నాగస్వరం) సా॥ 6-50; 7-30 టి. వి. రత్నం రా॥ 9-55 రెడ్డిరాజులు తెలుగునాటిర.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; సా॥ 7-30 తెలుగులో వార్తలు. 7-0 రవన్నాపైపుడి సన్నయ్య తెనుగుకనము (తెలుగు ప్రసంగం) 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 కంజీవరం యం. యస్. వెంకటపరదపిళ్ళ 6-0 యం. ఇమ్మి రా॥ 8-0 కే. సావిత్రి అమ్మాళ్ రా॥ 10-0 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, అక్టోబరు 8:

వేరుసెనగ; (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు టిటా అపిమెం 76 8-0 75 8 0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండ 500 పౌను గలది) 1-కి వెడ్డు రకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (సేల్స్‌టాక్సుతో సహా) రు. 165-8-0 పెంకాయనూనె 38 పౌనుగల డబ్బా 1-కి 20-12-9 కొప్పరి కాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0, రెండోరకం కొరడాచేరి 95-0-0; 105-0-0; ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండ 500 పౌనుండగలది 195-0-0 చక్కెర: కాన్పూరు 51-0-1. 51-10-4.

బంగారు: వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు వరకు 1-కి (ఇల్లరదర) 50-4-0 పెట్టా బంగారు తులం 73 12-0. పీమవెండి తులము 100-కి (రెడి) 130 0-0 తులం వెండి 1-కి 1-5 6

నూలుధరలు

మధురమిల్సు:— 20 నెం. బాడితెరగు (10 పౌ) రూ. 11-9-0. 40 నెం. బాడితెరంగు (10 పౌ) 17-14-0. 60 నెం. బాడితెరంగు (5 పౌ) 19-0-0. 80 నెం. బాడితెరంగు (5పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్సు:- నెం. 20½ కంబోడియా (10 పౌ) 12-4 6 40 నెం. కావేరిన (10 పౌ) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10పౌ) 17-14-0. 60 నెం. కొత్తారి మెదటిరకం (5 పౌ) 19-0-0. 60 నెం. గ్వాన్ (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతరరకాలు (5 పౌ) 25-0-0. 100 నెం. ఇతరరకాలు (5 పౌ) రూ 32-8-0



భారత దేశమునం దంతటను ప్రభుత్వమువారిచే విధింపబడిన హార్లిక్స్ యొక్క చిల్లరగా అమ్ము గరిష్టధర సీసా ఒక్కంటికి రూ. 3-6-0 దానికన్న ఎక్కువ ఇవ్వకుడు

ప్రజాక్షేమమునకై హార్లిక్స్ లిమిటెడ్ వారిచే ప్రకటింపబడినది

Copyright Horlicks Ltd. JWT(E)LTD.

మైసూరులో మీరు దసరాకు వచ్చినపుడు మైసూరు దసరా ప్రదర్శన భవనములలో బ్లాక్ 'L' లో నెం. 14 రు స్టాలును దర్శించి డి.ఎం.ఎం. స్పెషల్ జవ్వాదిపత్తులు (ఆదర్శనీయమైన ఒక సంస్థానపు ఉత్తమమైన జవ్వాదిపత్తులు.) ఒక ప్యాకెటును కొనుడు.

ట్రేడ్ మార్కు. D.M.M. M. MUDDANNA & SONS B.C.I.T.

ఎం. ముద్దన్న అండ్ సన్సు,
పర్ ఫ్యూమర్సు 158, అవెన్యూరోడు, బెంగుళూరుసిటీ.



దూది నూళ్లు

5,00,000 కండెలు — గట్టిదనమునకు, నమ్మకమునకు యెక్కువ పరీక్ష — 80 నెంబరు వరకు.

చేయబడి మదుర మిల్సు నూళ్లు వాటి నాణ్యతవలన శ్రేష్ఠమైనవిగా రుజువుచేయబడినవి.

మదురమిల్సు కంపెనీ లిమిటెడ్.

మిల్లులు
మధుర, ట్యూటికొరిన్, అంబాసముద్రము

మేము సప్లయి చేయునవి
నేత, అల్లిక ఫ్యాక్టరీలకు అన్నిరకముల గ్రే యారన్సు.
మేము నేత నేయము.

మా ప్రత్యేకతలు:
ఒంటినూలు - జంట నూళ్లు - చీజ్ యారన్సు
పడుగునూలు - కోన్‌యారన్ - కార్టుయారన్
కోంబ్డుయారన్సు - వగైరా.

మేనేజర్సు:
మెసర్సు ఏ. అండ్ ఎఫ్. హార్వే లిమిటెడ్,
మధుర.



రిలిం సిగరెట్లు

మందగమనమున పాప్సు ట్రాట్ నృత్యసమయములో ఐయర్వెదలు మనోహర గానమాధుర్యము కంటె రిలిం సిగరెట్లు యెక్కువ ప్రశమనముగాను తృప్తిగాను వుండును. అరుదైన పొగాకులను నేర్పుగల మిశ్రమము చేసిన ఫలితము తీసిగరెట్లు పరి సిగరెట్లు నాలుగు అణాలు.

GREYS' ADVTG. SER. (GT 250) GOLDEN TOBACCO CO., BOMBAY 24.